ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 03-05-2026 పేజీలు : 16



తెలంగాణ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

# ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే

-ప్రభుత్వ విప్ లతో సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



11 పేజీలో...

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



5 పేజీలో...

## ఇటుక బట్టిపై ఆకస్మిక తనిఖీ

- బాల కార్మికత్వంపై హెచ్చరిక

9 పేజీలో...



# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి..
విజయవంతమైన నియోజకవర్గ స్థాయి సభలు..

10 పేజీలో...



## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన



10 పేజీలో...

## ఓఆర్ఆర్ ప్రమాద బాధితులకు కేటీఆర్ నివాళి

- ఉస్మానియా మార్చురీ వద్ద కుటుంబ సభ్యులకు పరామర్శ
- సిరిసిల్లకు తరలిన ఆరుగురు మృతుల భౌతిక కాయాలు



6 పేజీలో...

# ప్రేమ పెళ్లి - యువతీ ఆత్మ హత్య

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి)మే 02:- నాతో పెళ్లి చేసుకుంటానని కొన్నేలు ప్రేమాయణం సాగించి ప్రియుడికి ఇది వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియుడు తనకు మోసం చేసారని నాకు న్యాయం చెయ్యాలని ఏకంగా పాత పోలీస్ స్టేషన్ భవనం పై దూకిన సంఘటన బాల్కొండ లో జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.బాల్కొండకు చెందిన భాశెట్టి సాయికుమార్ తో 20 సంవత్సరాల యువతీ కొంత కాలంగా ప్రేమా యానశీ సాగించారని కానీ భాశెట్టి సాయికుమార్ ఇదీ వరకే పెళ్లి అయిందని తెలిసి ప్రియురాలు కలత చెంది నాకు న్యాయం చేయాలనీ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎవరికి తెలియకుండానే కొద్దీ దూరంలో పాత పోలీస్ భవనం పైకి ఎక్కి కిందకు దూకేయడంతో ప్రాణాపాయం తప్పింది.వేణు వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

## శ్రీశ్రీశ్రీ సమయపురం మారెమ్మ (మహాలక్ష్మి), శ్రీరామలింగేశ్వర మరకత లింగ దేవాలయా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, మే 2 (విజన్ ఆంధ్ర)-జగద్గిరిగుట్ట డివిజన్ (126) పరిధిలోని భూదేవి హిల్స్‌లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సమయపురం మారెమ్మ (మహాలక్ష్మి), శ్రీరామలింగేశ్వర మరకత లింగ దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యంతో విరాజిల్లుతున్నాయి. ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా శనివారం క్షేత్రస్థాయిలో విశేష పూజా కార్యక్రమాలు కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖులు కొలుకుల జైహింద్ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఈ పవిత్ర కార్యంలో పాల్గొనడం సంతోషంగా ఉ ందన్నారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆధ్యాత్మిక వేత్తలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: శ్రీకాంతాచార్యులు: జై దుర్గా నవదుర్గ ఆలయ వ్యవస్థాపకులు పి. సెంథిల్ కుమార్, మారెమ్మ ఆలయ వ్యవస్థాపకులు ఎం. శ్రీధరాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు, ధర్మకర్తలు ఉ సభ్యులు, పి. రామకృష్ణ, మల్లా చారి, ప్రభాకర్, మధు, రాయి విగ్నేష్, మైలారం రాజు, దినేష్ సింగ్, దేవేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. భూదేవి హిల్స్ పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

# గ్రామం అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల సహకారం అవసరం

## - సర్పంచ్ సున్నం సుదర్శన్



కుకునూరుపల్లి, మే 02, విజన్ ఆంధ్ర : గ్రామం అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల సహకారం అవసరమని ఎల్లాయిగూడ సర్పంచ్ సున్నం సుదర్శన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎల్లాయి గూడలో గ్రామ నిర్మాణం, అభివృద్ధి కోసం బాలవికాస ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని, గ్రామ పౌరులందరూ ఒకే ఆశయం కొరకు పనిచేస్తే గ్రామంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. గ్రామంలో స్థిరమైన మార్పు కోసం నాయకులంత కలిసి పనిచేయాలని, ప్రజలను కలుపుకొని గ్రామాభివృద్ధిని సాధించాలని, ఒక్కరుగా చేయలేనిది అందరు కలిస్తే సాధ్యం అవుతుందన్నారు. గ్రామం ఆదర్శ గ్రామంగా మారాలంటే నాయకులంత ఐకమత్యంతో పార్టీలకు, కుల మత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నారు. బాల వికాస సంస్థకు గ్రామ పంచాయతీ నుండి పూర్తి సహకారం అందిస్తామని, గ్రామ సభకు ప్రతి కుటుంబం నుండి కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నిర్మాణ మేనేజర్ మంజుల, ఉపసర్పంచ్ మాసపాక జానీ, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు కో ఆప్షన్ సభ్యులు ఏకగ్రీవం

## - ఎమ్మెల్యే టీఆర్ఆర్ అభినందనలు



పరిగి, మే02(విజన్ ఆంధ్ర ): మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక శనివారం పరిగి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏకగ్రీవంగా జరిగింది. చైర్పర్సన్ కుడుముల రజిత అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో కాంగ్రెస్ కు చెందిన నలుగురు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. మైనార్టీ కోటాలో అక్బర్ హుస్సేన్, క్రిస్టియన్ మైనారిటీ కోటాలో కమల ఆనంద్, ఎక్స్ అఫిషియో జనరల్ కోటాలో ఆనం ఆంజనేయులు, ఎక్స్ అఫిషియో సీనియర్ సిటిజన్ కోటాలో ఫిరంగి పద్మ ఎన్నికయ్యారు. కో ఆప్షన్ సభ్యుల కోసం మొత్తం 26 నామినేషన్లు దాఖలయ్యాయి. కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశానికి మొత్తం కౌన్సిల్లో 18 మంది సభ్యులకు గాను కాంగ్రెస్ కు చెందిన వారు 10 మంది, బీఆర్ఎస్ కు చెందిన వారు 08 మంది హాజరయ్యారు. కో ఆప్షన్ మెంబర్లను ఎక్స్ అఫీషియల్ సభ్యుడు, ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సూచన మేరకు ఎన్నుకున్నారు. ఎన్నికై న నలుగురు కో ఆప్షన్ సభ్యుల చేత ఎన్నికల అధికారి, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేపించారు. కో ఆప్షన్ ఎన్నిక సమావేశానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ అభివృద్ధికి భాధ్యతయుతంగా పనిచేయాలని కో ఆప్షన్ మెంబర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కమల్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మర్పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల విజయ కేతనం

మర్పల్లి, మే 02 (విజన్ ఆంధ్ర): ఇటీవల విడుదలైన 2026 పదవ తరగతి ఫలితాల్లో వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది పాఠశాల మొత్తం 97.4% ఉత్తీర్ణత సాధించి ది.పాఠశాల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఆర్. నిఖిత: 600 మార్కులకు గాను 532 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.కె. గౌతమ్: 503 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.కె. మేనక 496 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిలయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మర్పల్లి పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో 97.4% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. క్రమశిక్షణతో కూడిన చదువు, ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ వల్లే ఈ అద్భుత విజయాలు సాధ్యమయ్యాయి" అని పేర్కొన్నారు. ముఖ్యంగా 532 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన ఆర్. నిఖిత, పాఠశాల పేరును నిలబెట్టారని కొనియాడారు. రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయంలో పాలుపంచుకున్న ఉపాధ్యాయ బృందానికి మరియు తోడ్పాటునందించిన తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమంగా నా ఇల్లును కూల్చేశారు న్యాయం చేయండి



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి)మే 02:- సర్పంచ్, వి. డి. సి వాళ్లు నా ఇల్లును కూల్చేశారని ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన చింతల భూషణ్ (72)ఆరోపించారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముప్కాల్ గ్రామానికి చెందిన చింతల భూషణ్ (72) ఇంటి నెంబర్ 2 -74 పూర్వం నుండే ఉందని మాకు ఎలాంటి సమాచారం లేకుండానే మా ఇల్లును పూర్వ సర్పంచ్ మరియు గ్రామ వి. డి. సి వాళ్ళు కలిసి కూల్చివేశారని చింతల భూషణ్ శనివారం రోజు పత్రికా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు,ఈ విషయం పై రాష్ట్ర హై కోర్టులో పిటీషన్ నెం 1287/2023 తేదీ 13-06- 2023,మరియు ముప్కాల్ పోలీస్ లకు తేదీ 17-07- 2023 ఫిర్యాదు చేసిన అనంతరం ప్రజా వాణి లో కూడా న్యాయం కోసం ఫిర్యాదు చేసిన కూడా నాకు న్యాయం జరగటం లేదని చింతల భూషణ్ ఆవేదన వ్యక్తం చేశారు.పైగా తాను పోలీస్ స్టేషన్ లో, హై కోర్టులో వేసిన కేసు వాపసు తీసుకోవాలని గ్రామ అభివృద్ధి కమిటీ మరియు పూర్వ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ వేదిస్తున్నారని,నా ఇంటి స్థలంలో బస్టాండ్ నిర్మితమవు తుందని అంటున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు.పత్రికల విలేకరులు నా సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్లాలని చింతల భూషణ్ పాత్రికేయుల సమావేశంలో వేడుకున్నారు.

వి. డి. సి ఆగడాలు అంతం లేదా ?

బాల్కొండ నియోజక వర్గంలో లోని అనేక గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీలని అమాయక ప్రజల్ని వేధింపులకు గురి చేస్తున్నారని నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక మరియు సాంస్కృతిక జిల్లా అధ్యక్షులు బి.ఆర్ నర్సింగరావు ఆరోపించారు. బాల్కొండ నియోజక వర్గంలోని అనేక గ్రామాల్లో వి. డి. సి లుగా ఏర్పడి పోటీ ప్రభుత్వాలను నడిపిస్తున్న రని, పోలీస్ చట్టాన్ని గౌరవించ కుండా "తాము ఆదేశించేదే చట్టం" ప్రభుత్వ చెట్టాలని గౌరవించ కుండా వారూ చేసిందే చట్టం - దీన్ని గ్రామంలో అందరూ పాటించాల్సిందే అని " హుకుం " జారీ చేస్తూ పోటీ ప్రభుత్వాలను నడిపిస్తున్నారని నర్సింగ్ రావు ఆరోపించారు. బాల్కొండ నియోజక వర్గం లోని ఆయా గ్రామాల్లో వి.డి.సి వాళ్ళు చెప్పిందే వినాలనే కఠిన నిబంధనలు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో వి డి. సి కి వ్యతిరేకంగా పోలీస్ లేదా రెవెన్యూ దృష్టికి తీసుక వెళ్ళితే గ్రామ బహిష్కరణలు చేస్తూ అమాయక ప్రజల్ని వేదింపులకు గురిచేస్తు న్నారని ఈ విషయంలో పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి అమాయక ప్రజలని వి. డి. సి ల వారి నుండి కాపాడాలని నర్సింగ్ రావు పత్రిక ప్రముఖంగా విజ్ఞప్తి చేసారు.

## పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



కాటారం, మే 2 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డిని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల కాలంలో ప్రభాకర్ రెడ్డికి గుండెపోటు రావడంతో హైదరాబాదులో చికిత్స పొందిన అనంతరం ఆయన స్వగృహానికి చేరుకున్నారు.కాగా శుక్రవారం రాత్రి కాటారంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రభాకర్ రెడ్డిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. మెరుగైన చికిత్స, ఆరోగ్యం కుదుటపడేంతవరకు పార్టీ పక్షాన నిలబడతామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అయిత శకుంతల ఉన్నారు.

## కోడూరు గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

చౌటకూర్ మే 02 ( విజన్ ఆంధ్ర )పుల్కల్ మండలం కోడూరు గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం స్థానిక నాయకులు, అధికారులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుంటే రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని తెలిపారు.రైతులు మధ్యవర్తుల పాలవకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్ముకోవడం వల్ల న్యాయమైన ధర లభిస్తుందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు రవీందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేకా.. సామాన్యులపై జులుం.. బంధువుల అక్రమాలకు వత్తాసా?

**-సూరారంలో మహిళా ఇంటిపై ప్రతాపం.. గాగిల్లాపూర్‌లో బంధువుల షెడ్లకు రక్షణ కవచం!**

**-అధికారులను పావులుగా వాడుకుంటున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే: ఆకుల సతీష్ టీమ్ నిప్పులు**

?కుత్బుల్లాపూర్ (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని ప్రజల రక్షణకు వాడాల్సిన ఎమ్మెల్యే వివేకానంద, దాన్ని సామాన్యులను వేధించడానికి, తన బంధువుల అక్రమాలను కాపాడడానికి వాడుకుంటున్నారని ఆకుల సతీష్ టీమ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఒకవైపు చట్టబద్ధమైన అనుమతులు ఉన్న మహిళా ఇంటిని కూల్చాలని అధికారులపై ఒత్తిడి తెస్తూ, మరోవైపు అనుమతులే లేని తన బంధువుల భారీ కట్టడాలను కాపాడడం వివేకా ద్వంద్వ నీతికి నిదర్శనమని వారు విమర్శించారు.

– అనుమతులున్నా ఆగని వేధింపులు...

సూరారం పరిధిలో నివసిస్తున్న ఒక మధ్యతరగతి మహిళ తన ఇంటి నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు, పక్కా డాక్యుమెంట్లు కలిగి ఉన్నారు. అయినప్పటికీ, రాజకీయ కక్షతోనో లేదా స్వార్థంతోనో ఎమ్మెల్యే వివేకానంద ఆ ఇంటి కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయాలని కొంపల్లి మున్సిపల్ అధికారులను ఆదేశించడం దుర్మార్గమని ఆకుల సతీష్ బృందం పేర్కొంది. ?"ఎమ్మెల్యే అరాచకంపై ఇప్పటికే సదరు మహిళ సీఎంపీ (జవీజ) కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చట్టం ప్రకారం ఉన్న ఇంటిని అక్ర... ఎమ్మెల్యే అహంకారానికి నిదర్శనం"



బంధువుల అక్రమాలకు 'కలెక్టర్' ...

దుండిగల్ మండలం గాగిల్లాపూర్‌లో... ఎమ్మెల్యే బంధువులు ఎలాంటి అను... షెడ్లను నిర్మించారు. వీటిపై ఫిర్యా... వచ్చినా అధికారులు కనీసం అటు... ఎమ్మెల్యే వివేకా వేసిన రక్షణ కవచమేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోపణ 1: అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోకుండా కలెక్టర్ ద్వారా అధికారులపై ఎమ్మెల్యే ఒత్తిడి తెచ్చారు. ?ఆరోపణ 2: సామాన్యులకు ఒక రూలు, ఎమ్మెల్యే అనుచరులకు మరో రూలా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

–హైడ్రా (న్ణ=ూూ) మార్క్ విచారణ జరగాలి!

ఒక మహిళపై ప్రతాపం చూపిస్తూ సిగ్గులేకుండా ప్రవర్తిస్తున్న ఎమ్మెల్యే తీరుపై నియోజకవర్గ ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ వ్యవహారాలపై తెలంగాణ సీఎంఓ, తెలంగాణ స్టేట్ పోలీస్, ముఖ్యంగా హైడ్రా (న్ణ=ూూ) అధికారులు స్పందించి, గాగిల్లాపూర్ అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది."ఎమ్మెల్యే వివేకా.. నీ అక్రమ సామ్రాజ్యం కూలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. మహిళలకు అండగా మేము ఉంటాం, నీ అరాచకాలపై ఉద్యమిస్తాం" అని ఆకుల సతీష్ బృందం హెచ్చరించింది.

# వయసులో చిన్న.. సేవల్లో మిన్న..

**- యువ నాయకుడి ఔదార్యం.**

**- ఆలయ పూజారులకు రూ,15,000 వేలు ఆర్థిక సహకారం అందించిన బోర్ర ప్రవీణ్ కుమార్ రెడ్డి.**

**- హర్షం వ్యక్తం చేసిన నందిగామ గ్రామస్తులు.**

నందిగామ:మే 02(విజన్ ఆంధ్ర న్యూస్): నందిగామ మండల కేంద్రంలోని శ్రీ శివరామాంజనేయ స్వామి దేవాలయంలో నిత్య పూజలు అందిస్తున్న పురోహితుల సంక్షేమం కోసం శనివారం యువ నాయకుడు బోర్ర ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆలయానికి ఉదార స్వభావంతో స్థానిక దేవాలయ కమీటీ సభ్యులు వంకాయల నారాయణరెడ్డికి రూ. 15 వేలు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సనాతన హైందవ ధర్మ సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భక్తి మార్గం ద్వారానే ముక్తి మార్గం లభిస్తుందని,గుడి ఉంటే పురోహితుడుండాలని అప్పుడే భక్తులు తమ కోరికలు మొరపెట్టుకోవడం కోసం ఆలయానికి వస్తారని తన



అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేవాలయం ఉంటే భక్తితో పాటు మానసిక ప్రశాంతత,ఆధ్యాత్మిక చింతన లభిస్తుందని అందుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించి,దేవాలయ అభివృద్ధికి ఉడత భక్తి సహాయం చేయాలని ఆయన కోరారు. చిన్న వయసులోనే ఆలయ పురోయితులకు ఆర్థిక సహకారం అందజేసిన ప్రవీణ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బండారు రామ్ రెడ్డి,బలిజ లింగం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వన్నెల్ బి ఉపాధి హామీ కూలిపనుల్లో అవకాతకాలు

ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ నిజామాబాదు మే 02:- నిజామాబాదు జిల్లా బాల్కొండ మండలం వన్నెల్.బి గ్రామంలో శుక్రవారం రోజు ఉపాధి హామీ కూలీలకు అందని మంచినీరు ఎండలో కూలి పని చేస్తున్న కూలీలు అధికారులు టెంటు కావాలని అడిగినా కానీ పట్టించుకోని అధికారులు ఇలా ఎన్నో సమస్యలతో ఉన్నారని, పైగా ఉపాధి హామీ పనుల్లో ఒకరి పేరు మీద మరొకరు పనిచేయడం, తక్కువ మంది పనిచేస్తే,ఎక్కువమంది ఫోటో క్యాప్స చేయడం ఇలాంటి మరెన్నో సమస్యలు గురించి తెలుస్తున్న మండల అధికారులకు చీమ కుట్టినట్లు లేదు.

ప్రజా పాలన లో కూడా ప్రస్తావన

గత నెల 16 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సభలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి ఉశీదని వన్నెల్ కు చెందిన రామనాథశీ సభ దృష్టికి తెచ్చారు. ఉపాధి హామీ కూలీలను పనీ చేసి స్థలానికి పిలు పించుకోని నేషనల్ మొబైల్ మానిటటింగ్ సిస్టమ్ (ఎన్. ఏం. ఏం. ఎస్ )యాప్ ద్వారా 10 నిముషాలు ఫోటోలు దిగి కూలీలని ఆటోలలో ఇంటికి పంపిస్తు న్నారని పనులు మాత్రం జరగటం లేదని గత ఆరు నెలల క్రితం ప్రారంభించిన చిన్న పనీ కూడా పూర్తి కాలేదని బాల్కొండ ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్ సభ దృష్టికి తెచ్చారు.



కొత్త కూలిలకు చోటు లేదు

గత 20 సంవత్సరాల నుండి ఉపాధి హామీ కూలీలుగా చేరేందుకు ఉత్సాహంఉన్న ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త వారికి అవకాశం లేదని చెప్పుతు న్నారని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆరోపించారు.గత 20 సంవత్సరాలనుండి ఉన్న కూలీలే నేటికీ ఉపాధి కూలీలుగా పనీ చేస్తున్నారని,ఒకవేళ కొత్త వారిని తీసుకుంటే మా గుర్తు ఎక్కడ బయట పడుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మండల ఏ. పి. ఓ లకు భయం పుడు తుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేద ప్రజలకు పని కల్పించ డానికి వచ్చిన చట్టం.ఈ చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తు న్నారని మండలంలోని తదితర గ్రామాలలో ఉపాధిహామీ పనులు చేయకుండానే ఐరిష్ ఫోటోలు తీసుకొని వారానికి 300 రూపా యలు తీసుకొని ఉపాధి హామీ పనులు చేయకపోయినా మాకు డబ్బులు ఇస్తే మేము అంతా చూసుకుంటా మని ఫీల్డ్ అసిస్టెంట్స్ నుండి మండల ఏ.పీ.ఓ ఇదే పద్ధతిలో వ్యవ హరిస్తున్నారు,రోజుకు రెండు సార్లు ఫోటోలు తీసుకోవడం పనులు చేయకుండానే పని జరిగినట్టుగా నమోదు చేస్తు న్నారు.ఈ అవినీతి ఫీల్డ్ అసిస్టెంట్ నుండి జిల్లా పి. డి. డి. ఆర్. డి.ఏ అధికారికి తెలిసిన ఏమి తెలియనట్లు వ్యవహారిస్తు న్నారని వారు ఆరోపించారు.

ఖిల్లాలో ముల్ల పొదలు తీయడం లేదు

1059 లో ఏర్పడ్డా అల్లా కొండ ఖిల్లాలో పురాతన కట్దడాల చుట్టూ ముల్ల పొదలు చేరుకొని ఉన్నాయని వీటిని ఉపాధి కూలిలతో తొలగించాలని అల్ల కొండ ఖిల్లా పరిరక్షణ సమితి వారూ ఎంతోకాలంగా కోరుచున్న ఉపాధి అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపనలు ఉన్నాయి. పైగా ఖిల్లా లో ఉపాధి కూలిలతో పనులు చేపట్టాలని ఉన్నత అధికారులు చెప్పిన కూడా మండల ఏ. పి. ఓ పట్టించు కోవడం లేదని, ఊరి బయట ఏమాత్రం ప్రజలకు ఉపయోగం లేని పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

**- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 2 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గస్థాయి సమావేశంలో మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం మరియు పిల్లలు, యువతలో మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించడం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై విద్యార్థినీ, విద్యార్థులు మరియు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ ప్రమాద బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని, కేవలం క్షణికఆనందం కోసం మత్తు పదార్థాలను సేవించడం ద్వారా మీ భవిష్యత్తు లక్ష్యాలను, తల్లిదండ్రుల కలలను చేరుకోలేరన్నారు. వీటి వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. యువత పిల్లలు గ్రహించాలని మీతోటి వారు ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లయితే వాటి ద్వారా కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా గంజాయి లాంటి మత్తుపదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందని, ఇందులో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న, రవాణా విక్రయాలకు పాల్పడుతున్న వారిని పట్టుకోవడమే ఈ విభాగం ప్రత్యేకత అని తెలిపారు. ఎవరైనా మత్తుపదార్థాలు సేవించిన అమ్మిన డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అందరూ కలిసి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి కే. హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ , హుస్నాబాద్ పురపాలక సంఘం చైర్మన్ దండి లక్ష్మి మరియు పాలకవర్గం, జిల్లా సంక్షేమ అధికారి శారద, వివిధ జిల్లా శాఖ అధికారులు,బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, చైల్డ్ లైన్ అధికారులు పాల్గొన్నారు.

---

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: కుత్బుల్లాపూర్‌లో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

**- పాల్గొన్న టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మొహమ్మద్ జాకీర్ మరియు మహిళా నేతలు**

**- కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాలతో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు**



కుత్బుల్లాపూర్, మే 2: (విజన్ ఆంధ్ర) ప్రజల చెంతకే పాలనను అందిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశానుసారం, శనివారం కేవీఆర్ గార్డెన్స్‌లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 284 డివిజన్ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజల విన్నపాలను స్వీకరించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి సెక్రెటరీ మొహమ్మద్ జాకీర్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలన్నదే హన్మంత్ రెడ్డి సంకల్పమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు క్రియాశీలక పాత్ర పోషించారు. 131 డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత, డివిజన్ మహిళా జనరల్ సెక్రెటరీ సంగీత, ఉపాధ్యక్షురాలు మమత పాల్గొని, స్థానిక మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలులో మహిళలకు ప్రాధాన్యత దక్కేలా చూస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జాకీర్ తో పాటు, మహిళా విభాగం నేతలు, వివిధ డివిజన్ల ముఖ్య నాయకులు,

---

## మోదీ రాకతో తెలంగాణలో నూతన ఉత్తేజం: రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర): భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 10వ తేదీ సోమవారం నాడు హైదరాబాద్ వస్తున్న సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో రాజకీయ సందడి నెలకొంది. ఈ పర్యటనను పురస్కరించుకుని జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి పాల్గొని ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**సమరోత్సాహంతో సిద్ధం కావాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ పర్యటన కేవలం రాజకీయ పర్యటన మాత్రమే కాదని, తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరుస్తుందని వారు పేర్కొన్నారు. భారీ ఎత్తున తరలివచ్చి ప్రధాని సభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రధాని రాకను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు, జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి నాయకులు పాల్గొని పర్యటన విజయవంతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మున్సిపల్ విభాగం కీలకంగా వ్యవహరిస్తుందని, మోదీ పర్యటనకు బిజెపి పార్టీ శ్రేణులు అందరూ కదం తొక్కాలని కోరారు. "నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం విశ్వగురువుగా ఎదుగుతోంది అన్నారు. వారి రాకతో తెలంగాణలో బీజేపీ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొంది. మేడ్చల్ జిల్లా నుండి రికార్డు స్థాయిలో ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని మున్సిపల్ సెల్ కో-కన్వీనర్"

రావుల శేషగిరి, రాష్ట్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ప్రధాని పర్యటనపై తమ సంసిద్ధతను చాటారు.

---

## బిఆర్ఎస్ హయాంలోనే దేవాలయాల అభివృద్ధి జరిగింది..

**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**



లికుకునూరుపల్లి, మే 02,విజన్ ఆంధ్ర : పదేళ్ల బిఆర్ఎస్, కేసీఆర్ పాలనలోనే దేవాలయాల అభివృద్ధి జరిగిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీరప్ప కళ్యాణ మహోత్సవ ముగింపు వేడుకల్లో తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్మల ఆరాధ్య దైవం అయిన బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అన్ని కులాలకు సంబందించిన దేవాలయాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఇటీవలే నిర్మాణాలు పూర్తి చేసుకున్న దేవాలయాల కోసం తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు నిధులు ఇచ్చినట్లు గుర్తు చేశారు. బీరప్ప గుడి నిర్మాణం కోసం గతంలో కుర్మ సంఘం సభ్యులు విజ్ఞప్తి చేయగానే వెంటనే యాభై లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గుడి నిర్మాణం తర్వాత మొదటి సారిగా పెద్ద పండుగను జరుపుకుంటున్న కుర్మ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలోకి చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావును ఆలయ పూజారులు వేద మంత్రాలతో ఆలయంలోనికి స్వాగతం పలికారు. తదనంతరం కుకునూరుపల్లి కుర్మ కులస్థులు ఆయనను గొల్ల, కుర్మ ల సంప్రదాయమైన గొంగళి, డోలు తో సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని వారాహి అమ్మవారిని దర్శించుకున్న హరీష్ రావు వేద పండితుల ఆశీర్వచనం స్వీకరించారు. ఆయన వెంట ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజిఎస్ మాజీ సభ్యురాలు కోల సద్గుణరవీందర్, స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీలో జిల్లా టాపర్ గా ఆదర్శ విద్యార్థి

### - సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మే 2 (విజన్ ఆంధ్ర): ఎస్సెస్సీ ఫలితాల్లో 590 మార్కులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాపర్ గా నిలిచిన కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థిని మనోజ్ఞను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ధన్వాడలో శాలువాతో సన్మానించి , జ్ఞాపికను అందజేశారు. గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం పట్ల అభినందించి, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థినికి ఉత్తమ విద్యను అందించిన ఆదర్శ హైస్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఉపాధ్యాయులను, విద్యార్థిని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదర్శ విద్యార్థిని మనోజ్ఞను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తదితరులు అభినందించి షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, డిసిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## తాడిచెర్లలో ఘనంగా మేడే వేడుకలు

### - కార్మిక హక్కుల కోసం పోరాడదాం - హమాలీ సంఘం పిలుపు



మల్హర్, మే 01,విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన తాడిచెర్లలో మేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) వేడుకలను తాడిచెర్ల హమాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణ వద్ద ఎర్రజెండాను ఎగురవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ, చికాగో అమరవీరుల త్యాగఫలమే నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, పని ప్రదేశాల్లో భద్రత, మరియు కార్మికుల సంక్షేమం కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, వారి హక్కులను కాలరాసే ఏ శక్తినైనా ఎదిరిస్తామని ఈ సందర్భంగా నినదించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు కుర్రి రాజయ్య, ఉపాధ్యక్షులు చాట్లపల్లి శ్రీనివాస్, బోయ శ్రీనివాస్, ఇందారపు శంకర్, సమ్మయ్య, జంజర్ల సారంగు, తుంగపెల్లి సుమన్, మినుగు నాగేష్ అక్కపాక సమ్మయ్య, బండి రణధీర్ రావు హమాలీ సంఘం కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను 30 రోజుల్లోగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

పరిగి, మే 02(విజన్ ఆంధ్ర ): ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని , లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సోమవారము నుండి డివిజన్ స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని , డివిజన్ స్థాయి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# హక్కుల సాధనకే కార్మిక పోరాటాలు...

## వల్లెంకుంటలో ఘనంగా మే డే వేడుకలు



మల్హర్, మే 01 విజన్ ఆంధ్ర ' : "ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదం కేవలం ఒక పిలుపు మాత్రమే కాదు, అది శతాబ్దాల దోపిడీని ఎదిరించిన సమున్నత చైతన్యమని కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ పేర్కొన్నారు. మే డే సందర్భంగా మండలంలోని వల్లెంకుంట గ్రామంలో కార్మిక దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లెంకుంట సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినం కోసం ప్రాణాలర్పించిన కార్మికుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న హక్కులని గుర్తుచేశారు. భవణ నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పసుల పోశయ్య మాట్లాడుతూ కార్మికుడి శ్రమ దేశ నిర్మాణానికి పునాది అని, సమాజ గమనానికి చోదక శక్తి అని అన్నారు. అయితే, నేటికీ చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని, క్షేత్రస్థాయిలో కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. హక్కుల గురించి కేవలం ప్రసంగాలు, వాగ్దానాలు మాత్రమే కాకుండా, వాటి అమలు కోసం శ్రమిక వర్గం నిరంతరం చైతన్యంతో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం, గ్రామంలోని కార్మికులను సర్పంచ్‌లు బొమ్మ రజిత రమేష్ రెడ్డి, కొండ రాజమ్మలు శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి టి ఎఫ్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయితు బాపు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు శనిగరం సారయ్య మండల అధ్యక్షులు పసుల పోచయ్య, హమాలి సంఘం గ్రామ అధ్యక్షులు వేల్పుల లచ్చయ్య, మారపాక వెంకటి, మాల మహా నాడు గ్రామ అధ్యక్షులు వేల్పుల రవి, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మారపాక వినయ్, కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో జనగణన మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి

### -సిబ్బంది కి సర్వే సామగ్రి సిబ్బందికి అందజేత...



కల్లూరు,మే 2(విజన్ ఆంధ్ర) : మున్సిపాలిటీ పరిధిలో జనగణన-2027 నిర్వహణకు సిద్ధంగా మొదటి విడత సిబ్బందికి శనివారంతో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మున్సిపాలిటీ మేనేజర్, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ నందిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటీలోని 20 వార్డులకు సంబంధించి 26 మంది ఫీల్డ్ స్టాఫ్‌కు జనగణన ప్రక్రియలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ శిక్షణలో జనగణన ఫారమ్‌లు, డేటా సేకరణ పద్ధతులు,డిజిటల్ టూల్స్ ఉపయోగం,గ్రామీణ ప్రాంతాల్లో సర్వే సవాళ్లు,డేటా భద్రత మరియు నివేదిక సమర్పణ వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. శిక్షణ పూర్తి కాగానే,సర్వేకు అవసరమైన ఫారమ్‌లు, ఐడీ కార్డులు, మ్యాపులు, డేటా కలెక్షన్ కిట్‌లతో కూడిన సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ జనగణన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్లు పోట్రూ మధు,సత్య ఆధ్వర్యంలో జరిగింది.మొత్తం 20 వార్డుల్లోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జనగణన సర్వేను ఈ సిబ్బంది ప్రారంభిస్తారు. ఈ శిక్షణ ద్వారా సిబ్బంది జనగణన ప్రక్రియలో ఎటువంటి లోపాలు జరగకుండా చూసుకుంటారని,ఖచ్చితమైన డేటా సేకరణకు ఇది బలపడుతుందని మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం లో డీలింగ్ అసిస్టెంట్ ఎమ్ తనుజ, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్జీవో తాలూకా అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసులు

### - సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం.

**- నందిగామ:మే 02(విజన్ ఆంధ్ర న్యూస్):** టీఎన్జీవో షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడిగా ఎన్నికైన హెల్త్ ఎడ్యుకేటర్ జక్కుల శ్రీనివాసులకు సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల సాయిబాబా కాలనీలోని శివాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాలనీవాసులు,పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం కమిటీ అధ్యక్షుడు మంగ శంకర్ అధ్యక్షతన సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, ప్రధాన కార్యదర్శి బొబ్బిలిగామ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జక్కుల శ్రీనివాసులకు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ జక్కుల శ్రీనివాసులు తాలూకా అధ్యక్ష పదవికి అర్హుడని,ఆయనకు ఉన్న సేవాభావం, నిబద్ధత,ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు ఆయనను ఈ స్థాయికి చేర్చాయని కొనియాడారు. ముఖ్యంగా సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ శ్రీనివాసులు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు చేరువయ్యారని,ఉద్యోగులతో పాటు సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మాజీ అధ్యక్షులు బోర్వెల్ శ్రీరాములు గౌడ్, అమర్నాథ్ రెడ్డి,నాట్కో చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది బెన్నూరి చంద్రయ్య, టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు 26వ వార్డు కౌన్సిలర్ బి శివ (ఎన్ పి),రామిరెడ్డి, డీసీఎం సుధాకర్ రెడ్డి,ఐటి రాజేష్ కుమార్, గుంటి రమేష్,మందారం నరసింహులు, రిటైర్డ్ ఆర్టీసీ బాలస్వామి,రమణారెడ్డి, పురుషోత్తం రెడ్డి,క్యాషియర్ శ్రీశైలం,పోలీస్ రవి,విష్ణు (లడ్డు),సతీష్,కుమార్,అజయ్, బోల్ట్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.
సన్మాన కార్యక్రమానికి ప్రతిస్పందించిన జక్కుల శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్ని విభాగాల ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ, ముఖ్యంగా కాలనీ వాసులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తో దేశ వస్త్ర పరిశ్రమ రంగానికి మరింత ఊతం

తెలంగాణ రాష్ట్రానికి మరీముఖ్యంగా.. వరంగల్ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్న 'పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు'ను గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారు ప్రారంభించనున్నారు.

మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న శ్రీ నరేంద్ర మోదీ గారు హైదరాబాద్ నుంచి మే 10వ తేదీన వర్చువల్‌గా ఈ మెగా టెక్స్‌టైల్ పార్కును ప్రారంభిస్తారు.

అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో నిర్మించిన ఈ పార్కు.. టెక్స్‌టైల్ హబ్ గా మారనుంది.

ఈ పార్కు ద్వారా వస్త్ర ఉత్పత్తి, ఎగుమతులు మరింతగా వృద్ధి చెందనున్నాయి. దీంతోపాటుగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

రూ. కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. ఇప్పటికే , కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి.

1,327 ఎకరాల్లో విస్తరించిన ఈ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు. ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ రీజియన్ అండ్ అప్పారెల్ (పీఎం మిత్ర) పథకం కింద గ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టుగా ఎంపికైంది.

'ఫామ్ టు ఫైబర్',
'ఫైబర్ టు ఫ్యాక్టరీ',
'ఫ్యాక్టరీ టు ఫ్యాషన్',
'ఫ్యాషన్ టు ఫారిన్' అనే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 5ఎఫ్ విజన్‌ను ఈ మెగా టెక్స్ టైల్ ప్రతిబింబించనుంది.

## కూకట్ పల్లి రామాలయం పూజా కార్యక్రమంలో..... పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 02: కూకట్ పల్లి రామాలయం దేవాలయంలో గత పది రోజుల నుంచి బ్రహ్మాండమైన పూజా కార్యక్రమాలు జరుగుచున్నాయి. పూజా కార్యక్రమానికి రామాలయ మాజీ చైర్మన్ గొట్టుముక్కులో పెద్ద భాస్కర రావు సమక్షంలో రామాలయం దేవాలయంలో పూజా కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులు తెలంగాణ ప్రజానీకానికి కూకట్ పల్లి ప్రజలు ఎల్లప్పుడూ ఉండాలని సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ గొట్టుముక్కుల పెద్ద భాస్కరరావు ను శాలువతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు భాస్కర రావుకి ప్రత్యేక అభినందనలు జే పురంధర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీధర్ సూర్యనారాయణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ ప్రమాద బాధితులకు కేటీఆర్ నివాళి

**-ఉస్మానియా మార్చురీ వద్ద కుటుంబ సభ్యులకు పరామర్శ**

**-సిరిసిల్లకు తరలిన ఆరుగురు మృతుల భౌతిక కాయాలు**



సిరిసిల్లలో తీవ్ర విషాదాన్ని నింపిన ఔటర్ రింగ్ రోడ్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు ఈరోజు ఉదయం పరామర్శించారు. నిన్న జరిగిన ఈ ఘోర ప్రమాదంలో సిరిసిల్లకు చెందిన ఆరుగురు వ్యక్తులు మృతి చెందడంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే శనివారం ఉదయం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీకి చేరుకున్న ఆయన, మృతుల పార్థివ దేహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులర్పించారు.

అనంతరం, అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో కేటీఆర్ గారు మాట్లాడారు. ఆత్మీయులను కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్న వారిని ఆయన ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తాను వ్యక్తిగతంగా బాధిత కుటుంబాలకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒకే గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు ఇలా అకాల మరణం చెందడం తీరని లోటు అన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం మరియు ఇతర అధికారిక ప్రక్రియలు పూర్తయిన తర్వాత, ఆరుగురి మృతదేహాలను అంబులెన్స్‌లలో వారి స్వగ్రామమైన సిరిసిల్లకు తరలించారు. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాలను తరలించే వరకు కేటీఆర్ గారు అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ విషాద ఘటనతో అటు సిరిసిల్ల నియోజకవర్గంలోనూ, ఇటు ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలోనూ విషాద ఛాయలు అలముకున్నాయి.

# సంగారెడ్డిలో జనగణన-2027 శిక్షణ కార్యక్రమం ప్రారంభం



చౌటకూర్ మే 02 ( విజన్ ఆంధ్ర ) భారత జనాభా గణన (జణుచీ-ాఖా)-2027లో భాగంగా చౌటకూర్ మండలంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎన్. కిష్టయ్య ప్రారంభించి, శిక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని, అందులో భాగస్వామ్యం అవుతున్న సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. శిక్షణలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకొని, క్షేత్ర స్థాయిలో ఎలాంటి తప్పిదాలు లేకుండా డేటా సేకరణ చేయాలని అన్నారు. సరైన సమాచారం సేకరణ వల్ల ప్రభుత్వానికి ప్రజల అవసరాలు, సమస్యలు స్పష్టంగా తెలిసి, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన సులభమవుతుందని తెలిపారు.ఫీల్డ్ ట్రైనర్లు గోపికృష్ణ, లక్ష్మీనారాయణ సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లకు ప్రాక్టికల్ విధానాలు, ఫార్మాట్ నింపే విధానం, డేటా నమోదు పద్ధతులపై సమగ్రంగా శిక్షణ అందిస్తున్నారు. శిక్షణలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, మొబైల్ యాప్ వినియోగం, గణనలో ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది శిక్షణ పట్ల ఆసక్తి చూపుతూ, తమ సందేహాలను ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకున్నారు. అధికారులు శిక్షణను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు రాబోయే రోజుల్లో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

# హంస వాహనం పై పెన్నోబిలేసుడు దర్శనం

ఉరవకొండ మే 2 (విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని పెన్నోహోబిలంలో వెలసిన లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవములో భాగంగా శనివారం స్వామివారు హంస వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో స్వామి వారు ఆలయ వీదులగుండా విహరిస్తూ భక్తులకు కనువిందు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమేష్ బాబు ప్రధాన అర్చకులు ద్వారకానాథ చార్యులు, సిబ్బంది ఉబయ దారులు వేలూరు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తా మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరావు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మే 02: శ్రీరామ్ నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలసి పాద యాత్ర చేసిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో మరియు అధికారులతో కలసి పాద యాత్ర చేయడం జరిగిందని, అలానే అధికారులతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే వీధి దీపాల స మస్యను కూడా వెంటనే సరిచేయాలని అలానే, కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై అన్ని విభాగాల వారిని సమన్వయ



పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉ ంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ మల్లేష్, వీధి దీపాల సూపర్వైజర్ సుధాకర్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర వారి సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# సనాతన ధర్మాన్ని కాపాడాలి

**- ఓంకారేశ్వర ఆశ్రమ పీఠాధిపతి దేవదాసు**



హత్నూర విజన్ ఆంధ్ర ధర్మాన్నిహిందూబంధువులందరూ కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఓంకారేశ్వర ఆశ్రమ పీఠాధిపతి దేవదాసు స్వామీజీ అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన హత్నూర రామాలయంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో స్వామీజీ పాల్గొని మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆనంద సంవత్సరాలుగా దేశంలో కృషి చేస్తుందన్నారు. ముందు ధర్మం కోసం ప్రతి ఒక్కరు పట్టుబడి ఉండి దేశం ప్రతిష్ఠ కోసం యువత నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. దేవుళ్లను నమ్ముకుని హిందూ పూజలు చేస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుకుంటే ఇతర మతాలు మన మతంపై దాడి చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇతర మతాల దేవుళ్ళను బంధువులు ఎందుకు పూజించాలి అంటూ ప్రశ్నించారు. మన దీవులు లేఖన ఇతర మతాల్లోకి పోతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వక్త లు పెంటా రెడ్డి, రాజకుమారి, తోపాటు పలు గ్రామాల సర్పంచ్లు హిందూ బంధువులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 02 ఎస్ ఎన్ జి 81: హిందూ ధర్మ సమ్మేళన సమావేశంలో మాట్లాడుతున్న దేవదాసు

# నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు 'పున్నారెడ్డి' భరోసా!

**శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ తరగతులు**

**- మే 5 నుండి జూన్ 5 వరకు శిబిరం నిర్వహణ**

**- స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్, అబాకస్‌లో నైపుణ్య శిక్షణ**

**-రిజిస్ట్రేషన్లకు మే 5 ఆఖరు తేదీ**

గాజులరామారం, మే 02 (విజన్ ఆంధ్ర): సామాజిక సేవే లక్ష్యంగా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం గత పదేళ్లుగా అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ఈ ఏడాది కూడా విద్యార్థుల కోసం అద్భుతమైన అవకాశాన్ని ముందుకు తెచ్చింది. ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి నేతృత్వంలో ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులకు మేధో వికాసం కలిగించేలా ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నారు.

నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం పాఠ్యపుస్తకాల చదువు సరిపోదని గుర్తించిన పున్నారెడ్డి , ఈ శిబిరంలో కీలకమైన అంశాలపై శిక్షణ ఇప్పిస్తున్నారు:?స్పోకెన్ ఇంగ్లీష్: ఆత్మవిశ్వాసంతో ఇంగ్లీష్ మాట్లాడేలా శిక్షణ, ?కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్: సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాథమిక అవగాహన, అబాకస్: గణితంలో వేగం, ఏకాగ్రత పెంపొందించే అబాకస్ శిక్షణ,

దశాబ్ద కాలపు సేవా ప్రస్థానం

గత 10 సంవత్సరాలుగా నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తూ, వేలమంది విద్యార్థుల అభివృద్ధికి శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కారణమైంది. పున్నారెడ్డి సేవా నిరతిని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ వేసవి శిబిరాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరం వివరాలు: ?వేదిక: శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్, చిత్తారమ్మ దేవి నగర్, గాజుల రామారం.?కాలపరిమితి: మే 5వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు. సమయం: ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు. రిజిస్ట్రేషన్ గడువు: మే 05, 2026. ?మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్తి వివరాల కోసం 7997995252 నంబర్ కు కాల్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ట్రస్ట్ ప్రతినిధులు సూచించారు.

# 'ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి'

**-ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

**-బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.50 వేల విరాళం**



ఇబ్రహీంపట్నం, మే 2 (విజన్ ఆంధ్ర ) : ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూరు గ్రామంలో నిర్మిస్తున్న బీరప్ప స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం మర్రి నిరంజన్ రెడ్డి భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని తన నివాసంలోని తమ సొంత నిధులు రూ. 50 వేల రూపాయలను గ్రామస్తులకు, ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కులాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్నట్లు తెలిపారు. బీరప్ప స్వామి దయతో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో మెలగాలని, సిరిసంపదలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ బీరప్ప స్వామిని వేడుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి సహకరిస్తే, ఆ భగవంతుడు మనలను చల్లగా చూస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణాలకు తమ వంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 4వ తేది నుండి 14 వ తేది వరకు నిర్వహించే దైవ కార్యక్రమాలకు రావాలని ఆహ్వానాన్ని అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్థులు మర్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకుర్మ సాగ లక్ష్మయ్య, కురుమ సంఘం పెద్దలు మేకమ్ లక్ష్మీ, జంగయ్య, లింగం, శ్రీశైలం, యాదగిరి, రాజు, యాదగిరి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తాటి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 2 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలోని తాటి వనములో బూట్ల కనకయ్య అనే వ్యక్తి తన వ్యవసాయ భూముల ఉన్న కల్లు పారే తాటి చెట్లను అర్ధరాత్రి సమయంలో కార్మికుల దినోత్సవం అయిన మే డే రోజున అక్రమంగా నరికి వేయడంతో ఇట్టి విషయంలో గౌడ కార్మికులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎక్సైజ్ అధికారులు శనివారం గ్రామానికి నరికేసిన చెట్లను పంచనామా చేశారు. ఈ సందర్భంగా గౌడ కార్మికులు మాట్లాడుతూ కళ్ళు పారే తాటి చెట్లు నరికి వేయడంతో తమ ఉపాధి కోల్పోయామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వం అతనిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి గీతా కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఆదుకోవాలని గీత కార్మికుల పక్షాన పందిళ్ళ గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రశాంత్ ఎక్సైజ్ అధికారులను వేడుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ టుడే రమేష్ గౌడ్ సంఘానికి టిఆర్ఎస్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు తెలుపుతూ గీతా కార్మికుల పొట్టలు కొట్టిన వారిని ఉపేక్షించొద్దని ఎక్సైజ్ అధికారులు స్పందించి ఎంతటి వారైనా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు బీసీ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు మార్క అనిల్ గౌడ్ మరియు గ్రామ గీతా కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర అధికాలకు విన్నతి చేసిన బాల్కొండ సర్పంచ్



ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాదు మే 02:- శనివారం రోజు హైదరాబాద్‌లో ఆత్మనిర్భర్ పంచా యతీ కార్యక్రమంపై అవగాహన సదస్సులో నిజామా బాదు జిల్లా బాల్కొండ మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ గాండ్ల రాజేష్ పాల్గొన్నారు. ఇందుకు వివ రాలు ఇలా ఉ న్నాయి.కేంద్ర ప్రభుత్వం మొదటగా తెలంగాణలోని సొంతగా నిధులు సమకూర్చు కుంటున్న గ్రామపంచాయతీలను గుర్తించి మరిన్ని కొత్త ఆలోచనతో మీ గ్రామానికి ఆదాయాన్ని సమకూర్చే ఆలోచనలను వారికి తెలియజేయండి అని కోరగా

బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికారులకు గ్రామ అభివృద్ధి కి స్వతహాశీగా ఎలా నిధులు సమాకుర్చుకోవాలో ఇందుకు కేంద్రం ఏవిధంగా సహాయం చెయ్యాలో వివరించడంతో సమావేశంలో సర్పంచులతో పాటు అధికారులు స్పందిశీచడం జరిగింది.వెంటనే సభ వేదికపై ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారి గ్రామీణ మంత్రిత్వ శాఖ అధికారి వివేక్ భరద్వాజ్ ఐ. ఏ. ఎస్, స్పందించి, సర్పంచ్ ఆలోచన విధానాన్ని మెచ్చుకున్నారు.ఇదే వేదికపై తెలంగాణ పంచాయతీ రాజ్ ప్రత్యేక కార్యదర్శి ఏం. దాన కిషోర్, మరియు పంచాయతీ రాజ్ కమిషనర్ డి. దివ్య, తో పాటు నాబార్డ్ డిప్యూటీ డైరెక్టర్ అజయ్ కుమార్ సూద్, బాల్కొండ సర్పంచ్ వివరించిన విధానాన్ని మెచ్చుకున్నారు.

## ప్రతి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ప్రజా వాణి కార్యక్రమం

కల్లూరు, మే 02(విజన్ ఆంధ్ర ) డివిజనల్ పరిధిలోని ప్రజలకు ప్రతి సోమవారం ప్రజా పిర్యాదులు స్వీకరించి పరిష్కారం కార్యక్రమం నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. జి.ఓ. ఎం.ఎస్. నం. 3, తేదీ 30.04.2026 ప్రకారం, డివిజనల్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల స్వీకరించి,పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తాము అని ఈ కార్యక్రమం 04.05.2026 నుండి ప్రతి సోమవారం కల్లూరు సబ్-కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిం చబడుతుంది,అన్ని డివిజనల్ స్థాయి అధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు అవుతారు. కాబట్టి ఈ అవకాశాన్ని డివిజనల్ పరిధి ప్రజలు వినియోగించు కోవాల్సింది గా సబ్ కలెక్టర్ తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

**-కొలన్ హన్మంత్ రెడ్డి**

**-మైనారిటీల అభ్యున్నతే లక్ష్యంగా వినూత్న పథకాలు**

**-కుత్బుల్లాపూర్‌లో 400 మంది మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ**

**-ఘనంగా 'ప్రజా పాలన**

**- ప్రగతి ప్రణాళిక 99 రోజుల' సమావేశం**

కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల' కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగుతోంది. శనివారం కొంపల్లిలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో సీఈఓ కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజా సంక్షేమమే పరమావధిగా పని చేస్తోందని కొనియాడారు. "ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, నేరుగా సామాన్యుడి గడప తొక్కడమే మా లక్ష్యం. రైతులు, మహిళలు, యువత, మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు" అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన తెలిపారు. మైనారిటీ యువతకు ఉచిత స్కూటీలు, మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం ద్వారా వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. "కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 400 మంది మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశాం. ఇది ఆయా కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఎంతగానో దోహదపడుతుంది" అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలన యొక్క అసలు ఉద్దేశ్యం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమేనని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండాలని హన్మంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఘనంగా నిర్వహణ




చౌటకూర్ మే 02 ( విజన్ ఆంధ్ర ) పుల్కల్ మండల కేంద్రంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు డా. కిరణ్ రెడ్డి, డా. చిరంజీవి పాల్గొని రైతులకు పలు సూచనలు అందించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు బాగేష్, అంజుమ, గ్రామ సర్పంచ్ ప్రవీణ్, అభ్యుదయ రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా మాట్లాడి పంటల సాగులో యూరియా, ఎరువులు, పురుగుమందులను పరిమిత పరిమాణంలో వినియోగించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని, మట్టికి ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. అధిక దిగుబడులు సాధించాలంటే పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని, ప్రతి సీజన్‌లో ఒకే పంట సాగు చేయడం నివారించాలని సూచించారు. అలాగే పచ్చి ఎరువు పంటల సాగును ప్రోత్సహించాలని చెప్పారు.రైతులు పచ్చి ఎరువు పంటల విత్తనాల లభ్యత, ట్రాన్స్‌ప్లాంటింగ్ యంత్రాలపై సబ్సిడీల గురించి ప్రశ్నలు అడగగా, శాస్త్రవేత్తలు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన కొత్త వరి రకాల విత్తనాలపై అవగాహన కల్పించారు. నీటి వృథా తగ్గించేందుకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం వృక్షాలను పెంపొందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో సరికొత్త సాంకేతికతలపై అవగాహన పెరిగి, వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని శాస్త్రవేత్తలు తెలిపారు.

# బీటీ రోడ్డుకు మోక్షం ఎన్నడు

**- కంకర తేలి నరకయాతనగా అనంతారం తండా రోడ్డు**

**- అధికారుల నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు రైతుల ఆగ్రహం..**



కారేపల్లి,మే 02 (విజన్ ఆంధ్ర): గోవిందుతండా వయా అనంతారంతండా రహదారి నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని స్థానిక ప్రజలు,రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే గేట్ కారేపల్లి – గోవిందు తండా వయ అనంతారం రహదారి 2004వ సంవత్సరంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో భాగంగా రూ.80 లక్షల నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఆ రోడ్డు కంకర తేలి రైతులు, పాదాచారలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,20 ఏళ్లు దాటినా కానీ ఇప్పటికీ ఆ రోడ్డుపై బీటీ రోడ్డును మంజూరు చేయలేదని స్థానికులు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.వర్షాకాలం అయితే పరిస్థితి దారుణంగా ఉందని,ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని,అంతేకాక ఈ రహదారి ఇల్లందు డోర్నకల్ ప్రధాన రహదారిని గేట్ కారేపల్లి మొండి గేటు దగ్గర కలుపుతున్న ప్రధాన రహదారి మార్గమని,చుట్టుపక్కల గ్రామాలకు ఉపయోగకరంగా ఉన్న ఈ రహదారికి బీటీ రోడ్డు మంజూరు చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బీటీ రోడ్డును మంజూరు చేయాలని అనంతారం, చీమల వారి గూడెం,రేగులగూడెం, రామకృష్ణపురం,గోవిందు తండా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సింగరేణి కోల్ మైన్స్ లో ఏప్రిల్ 2026 యొక్క ఉత్పత్తి మరియు రవాణ వివరములు

భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం బొగ్గు ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ నెల కు సంబంధించిన వివరాలను వారు తెలియజేస్తూ......

ఏప్రిల్ 2026 యొక్క ఉత్పత్తి మరియు రవాణ వివరములు:

బొగ్గు ఉత్పత్తి మరియు రవాణ

బొగ్గు ఉత్పత్తి లక్ష్యం : 2.35లక్షల టన్నులు

సాధించిన ఉత్పత్తి మరియు రవాణ :3.05లక్షల టన్నులు సాధించిన ఉత్పత్తి శాతం: 130 % రోజువారీ యావరేజి : 10165 టన్నులు

గని పేరు ఓబీ, లక్షల క్యూబిక్ మీటర్లు (ఓబీజవీ)
టర్నోవర్ రోజువారీ యావరేజి (క్యూ. మీ.)
సాధించినది. ఇది సంస్థ సిడయండి నిర్దేశించిన లక్ష్యం (క్యూ. మీ.)

| | | | |
|---|---|---|---|
| ఖుఖ రాజ 2 | 15.00 | 12.50 | 83 % |
| ఖుఖ రాజ 3 | 16.50 | 22.08 | 133 % |
| మొత్తం | 31.50 | 34.58 | 110 % |

అదే విధంగా ఈ నెల అనగా మే -2026 యొక్క ఏరియా లక్ష్యం 2.38 లక్షలటన్నులు ూూూా ఆన్యువల్) ఆపరేషన్ ప్లాన్ ) ప్రకారం రవాణా 2.38 లక్షల టన్నులు ఉండగా ఓపెన్ కాస్ట్ ఖుఖ–రాజ2 ఉ ఖుఖ రాజ 3 ఓబీ రిమూవల్ 32.50 ఓదీజవీ (ూూూా) గావుందని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అధికారులు ,ఉద్యోగులు ఉత్పత్తి పెంపు లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ,ప్రస్తుత పరిస్థితుల్లో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచడానికి సమన్వయంతో కూడిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

అన్ని విభాగాల ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉత్పత్తి పెంపు దిశగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓఖూ యంత్రాల పనిగంటలను పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన విధంగా ప్లానింగ్ మరియు అమలు జరగాలని తెలిపారు.

గైర్హాజరు శాతం తగ్గించడం ద్వారా ఉత్పత్తి స్థాయిని గణనీయంగా పెంచవచ్చని, ఈ దిశగా కార్మికులకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణతో కూడిన హాజరు, సమయపాలన, బాధ్యతాయుతమైన పనితీరు సంస్థ అభివృద్ధికి కీలకమని ఆయన స్పష్టం చేశారు.



అలాగే, ప్రతి ఉద్యోగి మరియు కార్మికుడు తప్పనిసరిగా వర్కింగ్ పర్మిషన్ సహా అన్ని భద్రతా నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, "రక్షణ విషయంలో రాజీ లేదు" అని ఆయన స్పష్టం చేశారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ద్వారానే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు అందరూ ఒకటిగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని, ప్రతి ఒక్కరూ తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. సమిష్టి కృషి, క్రమశిక్షణ, భద్రతా ప్రమాణాల పాటింపు ద్వారా ఏరియా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. "సమిష్టి కృషి -- క్రమశిక్షణ -- భద్రతతో కూడిన ఉత్పత్తి" అనే మార్గదర్శకంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.





## గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

గూడూరు మే 2( విజన్ ఆంధ్ర ):గూడూరులో అంబేద్కర్ సెంటర్ వద్ద చల్లని త్రాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత గారు. గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ గారు. గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి గారు. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాత్రి సంపత్. .గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్.లి?? గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గార్లపాటి శిరీష రాజేష్.ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్. పేరాల సురేందర్. గోపగాని శ్రీను. తంగళ్ళపల్లి కృష్ణ. రిటైర్డ్ టీచర్ చీర బిక్షపతి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్

జహీరాబాద్ మే 02 (విజన్ఆంధ్ర) : రాష్ట్రంలో జొన్న పండించే రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు జొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఝరాసంగం మండల్ మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మార్కెట్లో జొన్న ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. మద్దతు ధర ఉన్నప్పటికీ సరైన కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు మధ్యవర్తులకు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సాగునీటి సదుపాయం ఉన్న ప్రాంతాల్లో జొన్న సాగు అధికంగా సాగుతున్న నేపథ్యంలో ప్రతి మండల స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి నేరుగా పంటను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. అలాగే పంటకు సంబంధించిన చెల్లింపులను ఆలస్యం చేయకుండా వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ఆందోళనలు చేపట్టే పరిస్థితి వస్తుందని జగదీశ్వర్ హెచ్చరించారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకుని జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

## గ్రామస్తుల డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తాం

### - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

చేవెళ్ల:మే 02 (విజన్ ఆంధ్ర) : ఖానాపూర్ గేట్ వద్ద నేషనల్ హైవేపై అండర్‌పాస్ నిర్మాణం, రెండు వైపులా సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు నాంచేరి గ్రామ సర్పంచ్ అశోక్, బీజేపీ సీనియర్ నాయకుడు జయశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల మండలం నాంచేరి, ఖానాపూర్, ఆలూరు గ్రామాల ప్రజలు ఎంపీకి, నేషనల్ హైవే అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రోడ్డుకు ఇరువైపులా పంట పొలాలు ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వివరించారు. సురక్షిత రాకపోకల కోసం సర్వీస్ మార్గాలు అత్యవసరమని పేర్కొన్నారు. బస్ స్టాప్‌కు వెళ్లే వారికి ఆటంకాలు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి, అవసరమైన చర్యలు



త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు దేవుని శర్వలింగం, మాణిక్య రెడ్డి, ఉమాశంకర్, పూర్ణచందర్, చాకలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టిపై ఆకస్మిక తనిఖీ - బాల కార్మికత్వంపై హెచ్చరిక

జహీరాబాద్ మే 02 (విజన్ఆంధ్ర) : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల కేంద్రంలోని అర్జున్నాయక్ తండా సమీపంలోని ఇటుక బట్టిని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి జి.కవిత దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలు ఇటుకలను లారీలలో ఎక్కించడంలో సహాయం చేస్తున్నామని చెప్పగా, తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలకు సెలవులు ఉన్నందున పిల్లలు తమతోనే ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లలను పనిలో నిమగ్నం చేయడం చట్ట విరుద్ధమని, బాల కార్మిక నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జడ్జి హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమీక్షా సమావేశం

### -- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి మే 02 వలిగొండ (విజన్ ఆంధ్ర) యాదాద్రి జిల్లా భువనగిరి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష సమావేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డితో కలిసి నిర్వహించారు శనివారం.భువనగిరి నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.గత రెండేళ్లుగా ధాన్యం కొనుగోలు వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేస్తూ, గత పదేళ్లలో చేయని విధంగా రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి గరిష్టంగా 48 గంటల లోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని స్పష్టం చేశారు.

నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ,ఎక్కడ సమస్య వచ్చినా అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. మూసి పరివాహక ప్రాంతం కావడంతో కొంతమేర తాలు సమస్య ఉన్నప్పటికీ, అధికారుల సమన్వయంతో దాన్ని సమర్థంగా అధిగమిస్తున్నామని చెప్పారు. ఎఫ్ సిఐ. సివిల్ సప్లైయిస్ శాఖలు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం జిల్లాలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి భువనగిరి నియోజకవర్గంలోనే నమోదవుతుండటం



గర్వకారణమని పేర్కొన్నారు.రైతులు అధికంగా ఉత్పత్తి చేయడం వల్ల కొన్నిచోట్ల తాలు శాతం పెరగడంతో మిల్లర్లు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 3-7 శాతం తాలు ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు.ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉంటే తేమ శాతం తగ్గిపోవడం వల్ల రైతులకు నష్టం కలగకుండా వేగవంతమైన కొనుగోలు ప్రక్రియను అమలు చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి తాలు సమస్యతో పాటు ఇతర సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారని వివరించారు.

లారీల కొరత సమస్యను కూడా త్వరితగతిన అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామని హామీ ఇచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.ఈ నెల 22న హన్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే వచ్చి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నెల రోజులుగా కొనుగోలు జరగడం లేదని వ్యాఖ్యానించడం పూర్తిగా అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయడం. మానుకోవాలని.విమర్శించారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రతి గింజకు న్యాయం జరుగేలా కృషి చేస్తున్నామని అన్నారు.

బీజేపీ పాలనపై విమర్శలు చేస్తూ ఎన్నికలు పూర్తయ్యాక గ్యాస్ ధరలను రూ.1000 వరకు పెంచిన చరిత్ర బీజేపీదేనని, వారి విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రైతులు, మధ్యతరగతి, పేద ప్రజలపై భారాన్ని మోపే విధానాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.విమర్శలు చేయడం కంటే ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి హితవు పలికారు.ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ జిల్లా అధికారులు, వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు డైరెక్టర్స్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమగ్ర కృషి అవసరం



**- వలస సుభాష్ చంద్రబోస్**

అక్కన్నపేట, మే 2 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై గంభీరంగా స్పందించారు. విలేకరులతో మాట్లాడుతూ "విద్య నా హక్కు -- బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం" అనే నినాదంతో సమాజం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

దేశ అభివృద్ధికి విద్యార్థులే పునాది అని ఆయన పేర్కొన్నారు. పిల్లలను పనులకు పంపకుండా తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. బాల కార్మికులను ఇటుకభట్టీలు, కర్మాగారాలు, హోటళ్లలో పని చేయించడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలపై కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

పిల్లలకు స్వచ్ఛమైన, సురక్షిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. బాలల హక్కులు నాలుగు ప్రధాన విభాగాలుగా---జీవన హక్కు, అభివృద్ధి హక్కు, రక్షణ హక్కు, భాగస్వామ్య హక్కు---ఉన్నాయని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు.

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితంగా అమలు చేయాలని కోరారు. చదువు మానేసి తిరిగి బడికి వచ్చే విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా అవకాశాలు కల్పించాలని సూచించారు.

ఇప్పటికే స్వతంత్రం పొందిన దేశం 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇంకా బాల కార్మిక వ్యవస్థ కొనసాగడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణను బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని సమాజానికి బాధ్యతగల పౌరులుగా ఎదగాలని, విద్యార్థి దశలో సమయాన్ని సద్వినియోగం చేసుకుని పుస్తక పఠనంపై దృష్టి పెట్టాలని సూచించారు.

లిలి"పిల్లలు దేశ సంపద -- వారిని బడిలో చేర్పించి భవిష్యత్తును బలోపేతం చేద్దాం"లిలి అని వలస సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**- కూన శ్రీశైలం గౌడ్**

**-అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..**

**6 గ్యారంటీలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి**

**-కుత్బుల్లాపూర్ 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిలుపు**

కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడింది. కొంపల్లిలోని కేవీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన ఈ నియోజకవర్గ స్థాయి సమావేశానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

6 గ్యారంటీలు: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, దరఖాస్తుల క్రమబద్ధీకరణలో వేగం పెంచాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ శాఖల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రజల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ హన్మంత్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల సిద్ధాంతాలు నేటితరానికి మార్గదర్శకం కావాలి

**- ప్రొఫెసర్ కాశిం, జె.బి. రాజు పిలుపు**

**- మహనీయుల ఆశయాలను ప్రజల్లో విస్తరించాలి' ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల,మే 01 (విజన్ ఆంధ్ర): మహనీయుల సిద్ధాంతాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని దళితసేన జాతీయ అధ్యక్షులు జె.బి. రాజు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కాశిం పేర్కొన్నారు. చేవెళ్లలో మహనీయుల జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా బసవేశ్వర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేజీఆర్ గార్డెన్‌లో జరిగిన సభను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల త్యాగాల వల్లే సమాజం అభివృద్ధి చెందిందన్నారు. బుద్ధుడు సమానత్వాన్ని బోధించిన విషయాన్ని గుర్తు చేశారు. పూలే మహిళా విద్యకు చేసిన సేవలను వివరించారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసిందన్నారు. సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని కొనియాడారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. మహనీయుల ఆలోచనలు ప్రజల్లో విస్తరించేలా కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. జయంతి, వర్ధంతి నిర్వహణతో పాటు వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ పామేన భీం భరత్, మహనీయుల కమిటీ చైర్మన్ బురాన్ ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంఛార్జీ దేశమొల్ల ఆంజనేయులు, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కల్యాణియాదగిరి, మూడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, సుచిత్రబల్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, మహనీయుల కమిటీ వైస్ చైర్మన్లు మాచన్ పల్లి రామస్వామి, నారెగూడెం నరేందర్, కమిటీ సభ్యులు బ్యాగరి ప్రభాకర్, మల్లెపలి శ్రీనివాస్, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘాల సభ్యులు, మేధావులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి...

బోధన్, మే 02 (విజన్ ఆంధ్ర) : అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు అయినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బోధన్ పట్టణం ఆచన్ పల్లిలోని ఏ.ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించిన బోధన్ నియోజకవర్గ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. పంట రుణాల మాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఇంకనూ అర్హులు మిగిలి ఉంటే మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకాన్ని త్వరలో అమలు చేయనుందని వివరించారు. ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తోందని, ఇందులో భాగంగానే ఇటీవలే బోధన్ శివారు బెల్లాల్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం, మొక్కజొన్న సేకరణ జరుపుతున్నామని అన్నారు. సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కాగా, ఇసుక అక్రమ రవాణాను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఇసుక అవసరం ఉన్న వారు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎనలేని సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమిషన్ రూపంలో సమకూరిన రూ.3.80 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. అదేవిధంగా ఐసిడీఎస్ ద్వారా వంద అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు సెల్ ఫోన్లు అందజేశారు. ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేశారు. ఈ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యూఓ పద్మ, ఏసీసి శ్రీనివాస్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, ఏఎంసి చైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుడు మృతి కుటుంబానికి పదో తరగతి మిత్రుల చేయూత

జహీరాబాద్ మే 02 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలం చింతలగట్టు గ్రామంలో హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. కుటుంబానికి అతడే ప్రధాన ఆధారం కావడంతో భార్యతో పాటు నలుగురు చిన్నారులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రస్తుతం కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషాదవార్త తెలుసుకున్న సర్వర్ 10వ తరగతి స్నేహితులు వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తమకు తోచినంతగా విరాళాలు సేకరించి శుక్రవారం రాత్రి మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, తమ వంతు సహాయం ఎల్లప్పుడూ కొనసాగుతుందని మిత్రులు హామీ ఇచ్చారు. కష్టకాలంలో స్నేహితులు ముందుకు రావడం నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ సహాయక కార్యక్రమంలో దిగ్వాల్‌లో చదువుకున్న 2003--2004 బ్యాచ్‌కు చెందిన మిత్రులు, చింతలగట్టు గ్రామ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. స్నేహితుల ఈ సహాయం మృతుడి కుటుంబానికి కొంత ఊరటను కలిగించగా, సమాజంలో మానవత్వం ఇంకా నిలిచివుందని మరోసారి రుజువైంది.

# వాటోలి గ్రామంలో పదో తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

బైంసా :మే 02:విజన్ ఆంధ్ర : వాటోలి గ్రామంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 22 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. గ్రామ సర్పంచ్ సిహెచ్ సాయినాథ్, ఉపసర్పంచ్ జంగం ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించడంతో పాటు అభినందన సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల కృషి, పట్టుదలను గ్రామ పెద్దలు ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఓం ప్రకాష్, మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సరైన గ్రూప్ ఎంపిక చేసుకుని లక్ష్య సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. సర్పంచ్ సాయినాథ్ మాట్లాడుతూ, గ్రామ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సన్మాన కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను అభినందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల విజయమే గ్రామ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే

ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం వీజ=౧=ణ లో శాసనసభ, శాసనమండలి విప్ లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను విప్ లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేసవి నేపథ్యంలో నియోజవర్గాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలకు తీసుకోవల్సిన చర్యలు, ధాన్యం సేకరణలో పురోగతి వివరాలను ముఖ్యమంత్రికి తెలిపారు. ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. విప్ లు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్థానిక జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందన్న నమ్మకం ప్రజలకు కల్పించాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎం సూచించారు. ప్రభుత్వ విప్ లతో సమన్వయం చేసుకునేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వారంలో ఒక రోజు విప్ లకు అందుబాటులో ఉంటానని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయరమణరావు, రామచంద్రు నాయక్, వేముల వీరేశం, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు.

# “సే నో టు డ్రగ్స్” అవగాహన ర్యాలీలు నిర్వహించిన ఎక్సైజ్ శాఖ

0బైంసా :మే 02:విజన్ ఆంధ్ర : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ దుర్వినియోగ నిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్మల్ పట్టణం, ఖానాపూర్ మరియు భైంసా ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాలు, సైకోట్రోపిక్ పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు, సామాజిక మరియు ఆర్థిక నష్టాల గురించి అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. “సే నో టు డ్రగ్స్” నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. అనంతరం ప్రజలతో కలిసి
“డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి”
అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిరాకరించాలని



పిలుపునిచ్చారు. ర్యాలీలో జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, సీఐ అక్బర్ హుస్సేన్ మరియు సిబ్బంది, నిర్మల్ ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన సీఐ రంగస్వామి, ఎస్సై అభిషేకర్ డీటీఎఫ్ టీమ్ నుండి ఎస్సై సింధు మరియు సిబ్బంది, భైంసా నుండి ఎస్సై గజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జిల్లాలో నిరంతరం కొనసాగుతాయని జిల్లా మద్యనిషేధ మరియు ఎక్సైజ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ రజాక్ తెలిపారు.

# ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకారం

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ముందుగా అధికారులు ఆయనతో బాధ్యతలు స్వీకరింపజేసిన అనంతరం, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీకాంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు.
ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కి, ప్రభుత్వ సలహాదారు పెద్ది సుదర్శన్ రెడ్డి కి, రాజ్యసభ సభ్యులు మరియు ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేముల నరేందర్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి తాను కట్టుబడి పనిచేస్తానని, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, వివిధ రైతు మరియు కుల రాజకీయ సంఘాల నాయకులు, రైతులు పాల్గొని శ్రీకాంత్ రెడ్డిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధాన్య కొనుగోలు కేంద్ర ప్రారంభం



చౌటకూర్ మే 02 ( విజన్ ఆంధ్ర ) చౌటకూరు మండలంలోని బొమ్మరెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ప్రారంభించారు. రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వ చర్యలు ఈ సందర్భంగా మాట్లాడిన జైపాల్ నాయక్, రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మధ్య దళారులకు ధాన్యం అమ్ముకుని ఆగకూడదని, ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. పాల్గొన్నవారు.ఈ కార్యక్రమంలో ఉ పసర్పంచ్ రజిని గోపాల్, ఏపీఎం చంద్రశేఖర్, వెలుగు సీసీ సావిత్రి, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, మేనక గణేష్, గణపతి నాయక్, రాజ్ కుమార్, రవీందర్ నాయక్, హరిసింగ్, సాయిలు, రమేష్, దుర్వాస్, ప్రవీణ్, అబిలాష్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మే 2 శనివారం ప్రెస్ నోట్ విలేకరులకు నమస్కారములు
మే డే శుభాకాంక్షలు తో మే డే స్ఫూర్తితో

## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు



భువనగిరి, మే 2 (విజన్ ఆంధ్ర) : సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి విధాలను ఎండగాడదామని నాటి అమరుల స్ఫూర్తితో తో మేడే సందర్భంగా కార్మికుల హక్కుల రక్షణకై కలిసి పోరాడుదాం అని సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం రోజు మే డే సందర్భంగా భువనగిరి పట్టణంలో 11వ వార్డు బొమ్మాయిపల్లి గ్రామంలో జండా శాఖ కార్యదర్శి బండి రవి గారు ఆవిష్కరించారు మాయ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అదే విధంగా ఇండస్ట్రియల్ లో ఎల్లమ్మ గుడి వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాయ కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చి కార్మికుల హక్కులను అవకాశాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు పని గంటలు పెరగడంతో కార్మికులపై అనేక రకాలుగా పని భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారు నిరుద్యోగం మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు బిజెపి రెండవ సారి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మరింత కార్మికులపై భారాలు వేస్తూ పని గంటలు పెంచుతూ కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య వనం రాజు వోల్దాస్ అంజయ్య పర్వత్ బాలకృష్ణ దండు గిరి బండి రవి గుండెబోయిన కృష్ణ చింతల శివ కొత్త లక్ష్మయ్య

## 250 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 2 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శనివారం రోజున 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్మాణంలో జాప్యం చేయకుండా నిర్ణిత కాల వ్యవధిలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంటాక్టర్ ను ఆదేశించారు.

### శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నసిద్దిపేట సిపి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ సాధన రశ్మి పెరుమాళ్ సందర్శించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర శర్మ పూర్ణకుంభ స్వాగతం పలికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిఆలయ చరిత్ర మరియు అమ్మవారి యొక్క విశిష్టత జాతర కార్యక్రమాల గురించి వివరించి వేద ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఎసిబి



ఏసీపీ సదానందం, సీఐ శ్రీనివాస్,ఎస్ఐ లక్ష్మారెడ్డి మరియు ఇతర పోలీస్ అధికారులు, ఆలయ ఈఓ వి. కిషన్ రావు పాల్గొన్నారు.

# కూలర్లు ఆన్ లో ఉండగా నీరు పోయవద్దు

**- విద్యుత్తు భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

**- విద్యుత్తు డీఈ నాగరాజు**

కాటారం, మే 2 (విజన్ ఆంధ్ర) : కూలర్లు కరెంటు స్విచ్ ఆన్ లో ఉండగానే ఎట్టి పరిస్థితుల్లో అందులో నీరు పోయవద్దని విద్యుత్ శాఖ డిఈ నాగరాజు సూచించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కూడలి వద్ద విద్యుత్తు భద్రత వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఇళ్లల్లో, వ్యవసాయ పంప్ సెట్లు, బోరు బావుల వద్ద సర్వీస్ వైర్లు జాయింట్ లేకుండా చూసుకోవాలని కోరారు. ఇళ్లల్లో దుస్తులు ఆరబెట్టుకునే క్రమంలో మేకులు కొట్టి విద్యుత్తు వైర్లకు చుట్టడం ద్వారా షాక్ కు గురై చనిపోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. పిల్లలు ఆడుకునే సమయంలో స్విచ్ బోర్డులు వారికి అందకుండా పైకి ఎత్తులో బిగించుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో మాత్రమే గాలిపటాలను ఎగురవేయాలని పేర్కొన్నారు. సెల్ ఫోన్లు చార్జింగ్ పెట్టుకుని మాట్లాడవద్దని కోరారు. పంటల కోత సమయంలో హార్వెస్టర్లను ఉపయోగించేటప్పుడు విద్యుత్ వైర్లు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్తు లూజు వైర్లు ఉ



న్నట్లయితే శాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. మే ఒకటి నుంచి విద్యుత్తు భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఏదైనా సమస్య ఉన్నట్లయితే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ కాటారం డిఈ నాగరాజు తో పాటు ఏడి బి రమేష్, లైన్ ఇన్ స్పెక్టర్ మద్ది కిరణ్ కాంత్, లైన్మెన్ శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ శ్రీనివాస్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతల అవగాహన కార్యక్రమం

టేకులపల్లి, మే 2 (విజన్ ఆంధ్ర) : మండలం బోడు గ్రామంలో ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో మమేకమై పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. టి. భరత్ మాట్లాడుతూ, రైతులు పంటల సాగులో అధిక మోతాదులో ఎరువుల వినియోగం చేయడం వల్ల భూసారం తగ్గిపోతుందని సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం పాటించాలని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించారు.విస్తరణ శాస్త్రవేత్త డా. హేమ శరత్ చంద్ర మాట్లాడుతూ, కృషి విజ్ఞాన కేంద్రం అందించే సేవలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ మాట్లాడుతూ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.రైతులు ఒకే రకమైన పంటలపై ఆధారపడడం వల్ల గిట్టుబాటు తగ్గుతోందని, పంట మార్పిడి విధానం



పాటించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. ముఖ్యంగా పందిరి కూరగాయల సాగు, ఆయిల్ పామ్ పంట, అలాగే నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కుంకుడు పంట సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని సూచించారు.మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ, రైతులు అందరూ ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్‌తో పాటు సుమారు 60 మంది రైతులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోళ్లపై రైతుల ధర్నా

**- నాబార్డ్ మొక్కజొన్న కొనుగోళ్లు నిలిపివేత**

**- బార్దాన్ లేక రైతుల ఆందోళన**

మల్లంపల్లి, మండలంలోని రైతులు మొక్కజొన్న కొనుగోళ్లు జరగకపోవడం, బార్దాన్ (గన్నీ సంచులు) సరఫరా చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో కొనుగోళు జరుగుతాయని ప్రకటించినప్పటికీ, ప్రాక్టికల్‌గా ఎలాంటి చర్యలు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పంట కోత పూర్తయ్యి రోజులు గడుస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్నను తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా, బార్దాన్ అందించకపోవడం వల్ల పంటను సురక్షితంగా నిల్వ చేయలేకపోతున్నామని వాపోతున్నారు. “మా ధాన్యం బయటే పడివుండడంతో వర్షం పడితే పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు మొక్కజొన్నలను బార్దాన్ ఇచ్చి వెంటనే లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని కోరుతున్నారు.కొనుగోళ్లు ప్రారంభించాలి” అని రైతులు డిమాండ్ చేశారు. ఈ సమస్యపై రైతులు మార్కెట్ యార్డ్ అంబేద్కర్ సెంటర్



వద్ద ధర్నాకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే బార్దాన్ సరఫరా చేసి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అయితే, డిమాండ్లు నెరవేర్చకపోతే మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని రైతులు హెచ్చరించారు.

# రెండున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని సంక్షేమ అభివృద్ధిని విజయవంతంగా అమలు చేశా

## నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 2 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక లక్ష్మీగార్డెన్స్ లో హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హుస్నాబాద్ ఆర్డీఓ రామ్మూర్తి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని ఆర్డీఓ చదివి వినిపించారు. నియోజకవర్గ స్థాయి చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు. రైతు భరోసా రైతులకు అందించామని, మరణించిన రైతు కుటుంబాలకు రైతు బీమా అందించామని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పింఛను అందిస్తున్నామని,త్వరలోనే కొత్తగా మరింత మందికి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు.రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అక్కన్నపేట వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి టెండర్లు పిలిచామన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం తన బాధ్యత అని భూ నిర్వాసితులకు త్వరలోనే పేమెంట్ చేసి కాల్వల నిర్మాణం పూర్తి



చేస్తామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,శాతవాహన ఇంజనీరింగ్ కాలేజీ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎల్లమ్మ చెరువు సుందరికరణ అర్బన్ పార్క్, పట్టణ ఏటిసి సెంటర్ నిర్మాణం, న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని, 250 పడకలతో ఆసుపత్రి అభివృద్ధి చెందుతుందని మెడికల్ కాలేజ్ కూడా సాంక్షన్ చేసుకొని పీజీ తో ప్రారంభిస్తామని అన్నారు. స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశామన్నారు. హోల్సేల్ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తామని, చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మిస్తామని, ముల్కనూరు, సైదాపూర్, ఎల్కతుర్తి బస్టాండ్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. హుస్నాబాద్ లో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని, కోతుల బెడదని తగ్గించేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు.ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలన్నారు. త్రాగునీరు ఇతర వసతులు ఇబ్బంది కలగకుండా చూస్తున్నామని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు. వంగరలో నవోదయ విద్యాలయం స్థాపనకు ప్రయత్నం జరుగుతున్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేస్తున్న కృషిని తెలియజేసి ప్రభుత్వ పథకాల అమల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానం అని జిల్లా ప్రజల రక్షణ మరియు శాంతిభద్రతల పర్యవేక్షణకు సురక్ష నేత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు 128 కోట్ల రూపాయల విలువైన బ్యాంకు లింకేజి చెక్కులను, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను, నేతన్న భీమా చెక్కులను పంపిణీ చేశారు. 109 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, మిషన్ వాత్సల్య పోస్టర్లను రిలీజ్ చేశారు.అంతకుముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్

లింగాల గణపురం మే 3 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన కొమ్మరాజుల నర్సయ్య హఠాత్తుగా మరణించడం జరిగింది వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అక్షరాల 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మబ్బు కన్నయ్య , నియోజకవర్గ నాయకులు మబ్బు కరుణాకర్ , వార్డు మెంబర్లు మబ్బు క్రాంతి కుమార్ , కొత్తపేట బాలమణి భాస్కర్ , నక్కీర్త కరుణాకర్ , పార్టీ మాజీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు మబ్బు ఆదామ్ , మబ్బు నర్సయ్య , నీడిగొండ రామచందర్ , గంధమల్ల బాబు , యువజన నాయకులు మబ్బు అశోక్ ,మబ్బు భాస్కర్ ,మబ్బు విష్ణు ,తిప్పారపు యాదగిరి ,కళ్ళెం యేసు , కడకంచి వెంకటేష్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...

## ప్రజా పాలన కాదు.. ఇది అడుగడుగునా 'ప్రజా వంచన'!

కుత్బుల్లాపూర్, మే 2 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్నది 'ప్రజా పాలన' కాదు, ప్రజలను నిలువునా ముంచే 'వంచన పాలన' అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి. వివేకానంద తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రచార ఆర్భాటాల మీద ఉన్న శ్రద్ధ, ప్రజల కనీస అవసరాలు తీర్చడంపై లేదని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, 99 రోజుల కాంగ్రెస్ పాలన కేవలం మోసపూరిత వాగ్దానాలమయమని విమర్శించారు.

అంకెలు ఉన్నాయి.. కానీ అభివృద్ధి ఎక్కడ?

ప్రభుత్వం ఎంతో గొప్పగా విడుదల చేసిన 99 రోజుల ప్రగతి నివేదికలో పస లేదని, అది కేవలం కాంగ్రెస్ నాయకుల ఆత్మతృప్తి కోసం అల్లుకున్న కట్టుకథ అని వివేకానంద ఎద్దేవా చేశారు.

నిధులు లేని పథకాలు: పథకాల ప్రకటనలు తప్ప, వాటి అమలుకు రూపాయి కేటాయించిన దాఖలాలు లేవు అని విమర్శించారు.

# మీ రాజకీయ లబ్ధి కోసం రైతులను రెచ్చగొట్టొద్దు

**- బిఆర్ఎస్ పాలనలో వరి వేస్తే ఉరి అన్న మాటలను తెలంగాణ రైతాంగం ఇంకా మరువలేదు**

**- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ముమ్మాటికి కట్టుబడి ఉంది**



దౌల్తాబాద్,మార్చ్ 2 (విజన్ ఆంధ్ర): దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రవర్తనపై టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు పార్టీ కండువాలు ధరించి కార్యకర్తలను తీసుకువెళ్లడం మాత్రమే కాకుండా, వీధి రౌడీలా ప్రవర్తించడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు.ప్రజా ప్రతినిధిగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే సభలో అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కొత్త ప్రభాకర్ రెడ్డికి అలవాటైందని ఆరోపించారు. వడ్లు కొనడం లేదని విమర్శలు చేస్తున్న ఆయన, గతంలో "వరి వేస్తే ఉరి" అన్న కేసీఆర్ పాలనను గుర్తు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అమాయక రైతాంగాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని గణేష్ పంచమి మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎదుర్కొన్న కష్టాలను తెలంగాణ ప్రజలు మరచిపోలేదని అన్నారు. మల్లన్నసాగర్ భూనిర్వాసితుడు బీఆర్ఎస్ పాలనలో జరిగిన అన్యాయాల వల్ల తన ఇంట్లోనే అగ్నికి ఆహుతైన ఘటన ఇప్పటికీ ప్రజల మనసుల్లో ముద్ర వేసిందని పేర్కొన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, అధికార వ్యామోహంతో బీఆర్ఎస్ నేతలు వికృత చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇకనైనా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన వైఖరి మార్చుకుని ప్రజా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.భవిష్యత్తులో కూడా ఇదే విధమైన ప్రవర్తన కొనసాగితే, తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో ఇచ్చిన తీర్పు మాదిరిగానే బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# అంబేద్కర్ జయంతి నిర్వహణపై సంఘ బహిష్కరణ... తీవ్ర ఖండన

జహీరాబాద్ మే 02 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి నిర్వహించినందుకు బ్యేగారీ రాములు పై కొందరు వ్యక్తులు సంఘ బహిష్కరణ విధించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని నిర్వహించడం ప్రతి భారతీయుడి రాజ్యాంగబద్ధ హక్కు కాగా, అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకోవడం మరియు సంఘ బహిష్కరణ విధించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు సామాజిక వివక్షను ప్రోత్సహిస్తూ సమానత్వ విలువలను దెబ్బతీస్తాయని, ఇది కేవలం ఒక వ్యక్తి లేదా కుటుంబానికే కాకుండా మొత్తం సమాజానికి హానికరమని అన్నారు. ఈ ఘటనపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి అనుముల తుకారం బాధితులను కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు



ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టాలి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలి, ఈ సంఘటన స్థానికంగా ఉద్రిక్తతకు దారితీస్తుండగా, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# చెరుకుపల్లి కాలనీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డికి వినతి పత్రం అందజేత

కొంపల్లి, మే 2 (విజన్ ఆంధ్ర): కొంపల్లిలోని కేవీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా 284 గణేష్ నగర్ డివిజన్, చెరుకుపల్లి కాలనీకి చెందిన ప్రతినిధులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కాలనీలోని కమ్యూనిటీ హాల్ నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ.. కాలనీవాసుల సామాజిక అవసరాలకు కమ్యూనిటీ హాల్ ఎంతో కీలకమని, సరైన నిధులు లేక నిర్వహణ భారంగా మారిందని వివరించారు. సానుకూలంగా స్పందించిన హన్మంత్ రెడ్డి, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్, డీసీసీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సెక్రటరీ మొహమ్మద్ జాకీర్, సీనియర్ నాయకులు రమేష్ యాదవ్, తిరుపతి రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం

బెల్లంపల్లి, మే 2 విజన్ ఆంధ్ర సంక్షేమ పథకాల అమలుపై బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పరిధిలోని ఆర్పి గార్డెన్ లో సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ విభాగాల పరిధిలో అమలవుతున్న పథకాల పురోగతిని వివరించారు. ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ, తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. పథకాల అమలులో పారదర్శకత పాటించడంతో పాటు, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

గ్రామ, మండల స్థాయి అధికారులతో సమన్వయం పెంచి, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జె. సంపత్, తహశీల్దార్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# హోల్‌సేల్--రిటైల్ వ్యాపారుల పోరు....

# కూరగాయల సంక్షోభం

## - కూరగాయల కోసం ప్రజల అవస్థలు

బెల్లంపల్లి మే 2 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలో హోల్‌సేల్–రిటైల్ వ్యాపారుల పోరు కూరగాయల మార్కెట్‌ను పూర్తిగా కుదేలుచేసింది. హోల్‌సేల్ వ్యాపారులు నేరుగా రిటైల్ అమ్మకాలకు దిగడం, రిటైల్ వ్యాపారులు ఆందోళనకు దిగడంతో మార్కెట్ లో రోజుకోక లాగా పరిస్థితి నెలకొంటూ పరిస్థితి అదుపు తప్పుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వివాదం దెబ్బతో కూరగాయల సరఫరా దాదాపు స్థంభించింది. మార్కెట్‌లో కూరగాయలు దొరకడం కష్టసాధ్యంగా మారగా, దొరికినా అమాంతం పెరిగిన ధరలు ప్రజలను కుదిపేస్తున్నాయి. నిత్యావసరాల కోసం వచ్చే ప్రజలు కూరగాయలకోసం తిరగడం నిరాశగా దుస్థితి నెలకొంది. చిన్న వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతుండగా, సామాన్య కుటుంబాలపై ఖర్చుల భారం మరింత పెరుగుతోంది. రోజువారీ జీవనంపై ఈ సంక్షోభం నేరుగా ప్రభావం చూపుతోంది.

ఇంత తీవ్రమైన పరిస్థితి నెలకొన్నప్పటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉధృతమవుతున్నాయి. సమస్య పరిష్కారంపై కనిపించకపోవడం ప్రజల్లో నిరసన లు కనిపిస్తున్నవి .

ఇలాగే కొనసాగితే మార్కెట్ పూర్తిగా మూతపడే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించకపోతే పరిస్థితి చేయి జారిపోవడం తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం

కాటారం, మే 2 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం యందు ఈ నెల 4న (సోమవారం) ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ మేరకు ఇంచార్జ్ సబ్ కలెక్టర్ ఆదేశాల ప్రకారంగా కాటారం తాసిల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలు, వినతులు సంబంధిత ఆధార పత్రాలతో హాజరై, పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు ఘన నివాళి

కుత్బుల్లాపూర్ మే 2 (విజన్ ఆంధ్ర); ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నాదెండ్ల భాస్కరరావు దశదిన కర్మ కార్యక్రమం శనివారం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ ప్రముఖులు, సన్నిహితులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పోషించిన కీలక పాత్రను, ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నివాళులర్పించిన అనంతరం, నేతలు ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్, ఇతర కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. భాస్కరరావు మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# రైతులకు రుణ మాఫీ, రైతు బంధు వెంటనే విడుదల చేయాలని,పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు అమరణ నిరాహార దీక్ష



అదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 02 , (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో... స్థానిక కలెక్టరేట్ ముందర అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రైతు..ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రానికి చెందిన. కే కిశోర్ రావ్..అనే రైతు... రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రబీ రైతు బంధులో మిగిలిన రైతుబంధును వెంటనే విడుదల చేయాలని... రవి పంటలైన శనగలు జొన్నలు చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని... ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనేతరుల కుటుంబాల భూమిని కుటుంబ విభజనకు ప్రభుత్వం అనుమతించాలని... విభజన చేసేటటువంటి భూమి విస్తీర్ణానికి మాత్రమే స్టాంపు డ్యూటీని విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ... ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్టు రైతు తెలిపారు

# మే 4, నుండి ప్రతి సోమవారం డివిజనల్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,



మహబూబాబాద్ మే 2 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై జిల్లా స్థాయితో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయి లో (ఆర్డీఓ కార్యాలయాలలో) కూడా నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మహబూబాబాద్ డివిజన్ (మహబూబాబాద్ పట్టణం) తొర్రూరు డివిజన్ (తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో) ఇకపైన ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా మరియు ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అన్ని డివిజనల్ స్థాయి విభాగాల డివిజనల్ అధికారులు పాల్గొంటారని తెలిపారు.కావున సంబంధిత డివిజన్, మండలాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులను వారి సమీపంలో గల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్ డి వో) కార్యాలయములలో కూడా సమర్పించ వచ్చునని మరియు తగు రసీదు ను పొందవచ్చునని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# నానో ఎరువుల వినియోగం పెంచాలి

## -సబ్‌కలెక్టర్ మనోజ్ కుమార్

బెల్లంపల్లి మే 2 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పరిధిలోని ఆర్పి గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్‌కలెక్టర్ మనోజ్ కుమార్ వ్యవసాయ శాఖ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారులు,(ఏఈఓ) వ్యవసాయాధికారులతో,(ఏఓ) నానో యూరియా, నానో డి.ఏ.పీ నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతులకు సబ్సిడీపై వేపనూనెను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నానో యూరియా, నానో డి.ఏ.పీ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సంప్రదాయ యూరియా, డి.ఏ.పీ ఎరువుల బదులుగా నానో ఎరువులను ఉపయోగించడం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు పంటల దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏడీఏ బెల్లంపల్లి రాజా నరేందర్, వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, కాసిపేట వ్యవసాయ అధికారి ప్రభాకర్, తాండూర్ ఏఓ సుప్పు, కన్నెపల్లి ఏఓ ప్రశాంత్, వేమనపల్లి ఏఓ వీరన్న, మున్సిపల్ కమిషనర్, బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణ, నియోజకవర్గంలోని ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# పొద్దు తిరుగుడు గింజలను వెంటనే కొనుగోలు చేయాలి

## -బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్

అక్కన్నపేట మే 2 విజన్ ఆంధ్ర : పొద్దు తిరుగుడు గింజలను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని కోరుతూ ఈ రోజు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ సూద్దాల గంగారామ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ, ఆచరణలో మాత్రం రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదని విమర్శించారు.

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో దాదాపు 70 క్వింటాళ్లకు పైగా పొద్దు తిరుగుడు గింజలు నెల రోజులుగా కొనుగోళ్లు జరగక నిల్వ ఉన్నాయని తెలిపారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవ మంత్రి స్థాయిలో ఉన్నప్పటికీ, రైతుల సమస్యలపై స్పందించే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, వాటి పనితీరుపై పర్యవేక్షణ లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత మంత్రి స్పందించి, పొద్దు తిరుగుడు గింజల కొనుగోళ్లను



వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తే బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బండి రమణ రెడ్డి, యాస శ్రీనివాస్, అయిలేని గాల్ రెడ్డి, దొంతబోయిన శ్రీనివాస్, కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రణాళికపై చేవెళ్లలో విస్తృత సమీక్ష

## - ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో శాఖల పనితీరుపై చర్చలు

చేవెళ్ల,మే 02 (విజన్ ఆంధ్ర): ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పారదర్శకంగా ముందుకు సాగుతోందని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. చేవెళ్ల పట్టణంలోని కేజీఆర్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగమైన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ విభాగాల ద్వారా అమలవుతున్న పథకాలు, లబ్ధిదారుల వివరాలు, సేవల అమలు పరిస్థితులపై సమగ్ర నివేదికలు సమర్పించారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ శాఖ వివరించగా, సమావేశంలో పాల్గొన్న వారితో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘాలకు విడుదలైన రూ.147 కోట్ల 84 లక్షల 38 వేల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. గృహ వసతి, రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు సమర్థంగా



అమలవుతున్నాయని ప్రజాప్రతినిధులు వెల్లడించారు. అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దేవర సమతావెంకట్ రెడ్డి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ హిమబిందు, తహసీల్దార్ కృష్ణయ్యతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పార్టీ బలోపేతం సభ్యత్వ నమోదు కమిటీల నిర్మాణం చేపట్టాలి.



## -ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

## -సమావేశంలో పాల్గొన్న తాండూరు ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి.

తాండూరు, మే 2 (విజన్ ఆంధ్ర) జిల్లాలో పార్టీ బలోపేతం సభ్యత్వ నమోదు కమిటీల నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకులకు సూచించారు. శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పోరేషన్, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఎమ్మెల్సీ సురభి వాని, స్వామి గౌడ్, తాండూరు ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రతిష్టాత్మకంగా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక.

## --"బాలల భద్రత, రక్షణ, డ్రగ్స్ రహిత సమాజం"పై అవగాహన.

తాండూరు, మే 2 (విజన్ ఆంధ్ర) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా శనివారం "బాలల భద్రత, రక్షణ మరియు డ్రగ్స్ రహిత సమాజం" పైన వికారాబాద్ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పోలీస్ అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలు, సామాజిక భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. తాండూరు పట్టణంలో ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మహిళల రక్షణ, బాల్య వివక్షపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు, విద్యార్థినులకు మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పరిగి నియోజకవర్గం లో డీఎస్పీ, ఎస్ఐ ఆధ్వర్యంలో 'అరైవ్ – అలైవ్' పేరుతో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, సిసి కెమెరాల ప్రాముఖ్యత మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకతపై ప్రజలను చైతన్య పరిచారు. అలాగే దోమ ఎస్ఐ బాసపల్లి గ్రామంలో మహిళా భద్రత, సైబర్ క్రైమ్ అంశాలపై సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం చేపట్టారు.

మండలాల వారీగా పరిశీలిస్తే, చెం గోముల్ మరియు దుద్యాల్ ఎస్ఐలు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. కోట్ పల్లి ఎస్ఐ మైసమ్మ ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. కులకచర్ల



ఎస్ఐ తన సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత, సైబర్ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించగా, బొంరాస్‌పేట మండలం జాంకంపల్లిలో కూడా అవగాహన సదస్సులు జరిగాయి. కొడంగల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో షీ టీమ్స్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నవాబ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏహెచ్‌టీయూ, షీ టీమ్, భరోసా కేంద్రం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మరియు యంగిస్తాన్ ఫౌండేషన్ సహకారంతో "బాల పంచాయతీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 100 మంది విద్యార్థులు, అధికారులు పాల్గొన్న ఈ సదస్సులో బాలల హక్కులు, రక్షణ గురించి వివరించారు. బంట్వారం ఎస్ఐ సల్బాతాపూర్ గ్రామంలో బాల్య వివాహాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు తమ తమ పరిధుల్లో ప్రజలకు చేరువవుతూ, ప్రగతి ప్రణాళికలో చురుగ్గా పాల్గొని శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారు.

# ఇక ఆర్ఐలు,సర్వేయర్ వంతా!

**- నిబంధనల ప్రకారం పని చేస్తే బదిలీ... ఒత్తిడికి లోబడితే ప్రశంసలా..**

**- బదిలీ వెనక ఎవరి హస్తం....?**

**- కాంగ్రెస్ సర్కార్ లో బీఆర్ఎస్ నాయకుడి హవా**

**-మేడిపల్లిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

బోడుప్పల్,మే 03(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మేడిపల్లి మండలంలో వరసగా ఇద్దరు తహసీల్దార్లు,నయాబ్ తహసీల్దార్ బదిలీల అంశం హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం ఇక్కడ కొనసాగుతున్న ఇద్దరు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్‌ను కూడా బదిలీ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం. ఇలాంటి వరుస బదిలీలు కేవలం పరిపాలన అవసరాలకు కాకుండా, కొన్ని సమస్యాత్మక భూమి కేసులు,సర్వే నం.33 వంటి రికార్డులపై ఒత్తిడి కోసమేనా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. మీరు “నిబంధనల ప్రకారం పని చేస్తే బదిలీ... ఒత్తిడికి లోబడితే ప్రశంస”ఇలాంటి బదిలీలన్నీ రాజకీయ నాయకుల కనుసైగల్లో జరుగుతున్నాయని స్థానికంగా ఆరోపణ వినిపిస్తున్నాయి. మేడిపల్లి మండలంపై రెవిన్యూ ఉన్నతాధికారులు, ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి భూ రికార్డులు, సర్వే డాక్యుమెంట్లపై ఎలాంటి అక్రమ జోక్యం జరగకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ పితలాటకం లో అధికారులు, రాజకీయ నాయకుల హస్తం ఉండనే అనుమానాలు తేటతెల్లం చేయాలంటే ఇక్కడ జరుగుతున్న వరుస బదిలీలు,రికార్డు స్వాప్‌లపై తక్షణమే శాఖపరంగా పరిశీలన చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



**వరుస బదిలీలపై పలు అనుమానాలు**

మొదట ఇద్దరు తహసీల్దార్లు,డీప్యూటి తహసీల్దార్ బదిలీ చేయడం,ప్రస్తుతం ఇద్దరూ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు,సర్వేయర్‌ను కూడా బదిలీ జాబితాలో ఉంచారనే ప్రచారం స్థానికంగా జోరుగా జరుగుతోంది. ఇలాంటి బదిలీలు సాధారణంగా జరగవని, కొన్ని భూమి కేసుల సమయంలో మాత్రమే జరుగుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో బలంగా ప్రచారం జరుగుతున్నాయి.

**సర్వే నం.33 లో జోక్యం తొనెనా...?**

మేడిపల్లి మండలం చెంగిచెర్ల సర్వే నం.33 భూములు ప్రస్తుతం అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మారాయి. ఇక్కడ కొన్ని ప్రైవేట్ వ్యక్తులు, దేవాదాయ ట్రస్టు భూములు, కొంతమంది బీఆర్ఎస్ నాయకుల కుటుంబ భూములు కూడా ఒకే రికార్డు సర్వే నంబర్‌లో పొందుపర్చబడి ఉండటంతో వివాదాలకు తావిస్తున్నాయి. ఇలాంటి భూములపై రికార్డులు, సర్వే పత్రాలలో ఎటువంటి మార్పులు జరిగినా ప్రభావం భారీగా ఉంటుంది. అందుకే ఇక్కడ పనిచేసే తహసీల్దార్లు,డీప్యూటి తహసీల్దార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లపై గురి పెట్టి బదిలీలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానిక వర్గాలను పెద్ద ఎత్తున్న ఊహగానాలు వినిపిస్తున్నాయి.

**బదిలీల వెనక హస్తమెవరిది....?**

మేడిపల్లి మండలంలో జరుగుతున్న వరుస తహసీల్దార్లు,నయాబ్ తహసీల్దార్ బదిలీలు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు--సర్వేయర్‌పై బదిలీలు జరుగుతాయని వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ బదిలీలలో ప్రతిపక్షానికి చెందిన ఓ నాయకుడి హస్తం ఉండనే ఊహాగానాలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి.

సర్వే నం.33 భూముల రికార్డులు తారుమారు కోసం రెవిన్యూ ఉన్నతాధికారులు, ప్రస్తుత ప్రభుత్వం వైపు నుంచి జరిగే ప్రయత్నంలా ఉన్నాయనే అనుమానాలు ప్రజల నుండి రేకెత్తిస్తున్నాయి.

**మేడిపల్లి మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : రచ్చ కిషన్,మేడిపల్లి మండల సీపీఐ కార్యదర్శి**

మేడిపల్లి మండలం చుట్టూ జరుగుతున్న వరుస బదిలీలు, సమస్యాత్మక భూమి రికార్డుల మార్పులు చూసి ప్రజల్లో ఆందోళన రోజురోజుకీ పెరుగుతోంది. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు నిబంధనల ప్రకారం నిష్పాక్షికంగా పనిచేస్తే వారిని బదిలీ చేయడం కాకుండా, వారికి రక్షణ కల్పించాలి.

# కాంకేర్ జిల్లాలో విషాదం

## ఐఈడీ నిర్వీర్యం చేస్తుండగా పేలుడు

## నలుగురు జవాన్ల వీరమరణం

చర్ల/ ?కాంకేర్/రాయపూర్, మే 2 (విజన్ ఆంధ్ర): ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో శనివారం భారీ విషాదం చోటుచేసుకుంది, మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను (ఐ ఈ డి) వెలికితీసి నిర్వీర్యం చేసే క్రమంలో జరిగిన ప్రమాదవశాత్తూ పేలుడులో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. కాంకేర్ నారాయణపూర్ సరిహద్దు ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది ?కాంకేర్ ఎస్పీ నిఖిల్ రాఖేచా తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఉదయం చిన్నబెఠియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు డీ-మైనింగ్, ఏరియా డామినేషన్ మరియు సెర్చ్ ఆపరేషన్‌ను చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు భూమిలో పాతిపెట్టిన ఐఈడీలను గుర్తించిన పోలీసులు, వాటిని నిర్వీర్యం చేసే ప్రక్రియను ప్రారంభించారు.

?అయితే, ఐఈడీని నిర్వీర్యం చేస్తుండగా అది ఒక్కసారిగా శక్తివంతంగా పేలిపోయింది. ఈ ధాటికి కాంకేర్ డీఆర్‌జీ (డి ఆర్ జి) బృందానికి చెందిన నలుగురు సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు ,వీరిలో ముగ్గురు జవాన్లు ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

అమరులైన వీర జవాన్లు

ఈ ఘటనలో దేశ సేవలో ప్రాణాలర్పించిన వీరులు


సుఖ్రామ్ వట్టి (ఇన్‌స్పెక్టర్)


కృష్ణా కొమ్రా (కానిస్టేబుల్)

సంజయ్ గఢపాలే (బస్తర్ ఫైటర్ కానిస్టేబుల్)

పరమానంద్ కొర్రామ్ (బస్తర్ ఫైటర్ కానిస్టేబుల్ - రాయపూర్‌లో చికిత్స పొందుతూ మరణించారు,


బస్తర్ రేంజ్ ఐజీ సుందరరాజ్ పట్టిలింగం మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ ప్రాంతాల్లో పోలీసులు వందలాది ఐఈడీలను స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ప్రజల మరియు భద్రతా దళాల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో సాగిస్తున్న ఈ డీ-మైనింగ్ ప్రక్రియలో శనివారం అనుకోని విధంగా జరిగిన ఈ పేలుడులో నలుగురు జవాన్లను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో బస్తర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అమర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ పోలీస్ శాఖ నివాళులు అర్పించింది.










# భూపతి రెడ్డిని కలిసిన టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్ కిషోర్ రెడ్డి

## – పార్టీ బలోపేతమే లక్ష్యం: రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ

కుత్బుల్లాపూర్ మే 2 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (ప్రాజజ) ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన బొంగునూరి కిషోర్ రెడ్డి శనివారం మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డికి భూపతి రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీ కేవలం మర్యాదపూర్వకానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై లోతైన చర్చకు వేదికైంది. ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై నేతలు దృష్టి సారించారు: పార్టీ బలోపేతం: గ్రామ స్థాయి నుంచి పార్టీని ఎలా బలోపేతం చేయాలి, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని ఎలా నింపాలనే అంశాలపై చర్చించారు.

ప్రజా సమస్యలు – పోరాటాలు: ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆలోచనలు పంచుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాల ఎండగట్టడం: ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోషించాల్సిన కీలక పాత్ర గురించి చర్చ సాగింది.

ప్రజలకు చేరువయ్యేలా: కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సంక్షేమ పథకాల ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలని నిర్ణయించారు. “పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సీనియర్ల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని”బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సీనియర్, యువ నాయకత్వం సమన్వయంతో ముందుకు వెళ్తేనే పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు.